ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :03 17 సోమవారం, నవంబర్ 2025 పేజీలు : 12 వెల:రూ.2/-
Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

# శ్రీలంకపై వన్డే సిరీస్ గెలిచిన పాకిస్థాన్

- పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ట్రోల్ చేసిన ఆకాశ్ చోప్రా.. - పాకిస్థాన్ పరువు తీశారుగా! ట్టును అభినందిస్తూ
- ట్వీట్ చేసిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ప్రధాని
- ట్వీట్‌పై వ్యంగ్యంగా స్పందించిన ఆకాశ్ చోప్రా



(ప్రజా వీక్షణం ప్రతినిధి)

భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా.. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. శ్రీలంకపై వన్డే సిరీస్ గెలిచినందుకు పాక్ జట్టును అభినందిస్తూ షరీఫ్ చేసిన ట్వీట్‌పై చోప్రా ఘాటుగా స్పందించారు. మిగతా 2లో...

## పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న

# మూలధన వ్యయంపై ఆందోళన

- ఏపీ అభివృద్ధి అంతా డొల్ల...
- చంద్రబాబు విజన్ ఇదేనా - జగన్ విమర్శలు
- ఏపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వైసీపీ అధినేత జగన్ విమర్శ



(ప్రజా వీక్షణం ప్రతినిధి)

కొద్ది కాలంలోనే రూ.2.06 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణవైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. మిగతా 2లో...



## భారత్‌ను ప్రపంచంలో నంబర్ 1 చేయాలని మోదీ

# కృషి చేస్తున్నారు

- చాయ్‌వాలా ప్రధాని అయ్యాడంటే కారణం అదే: సీఎం చంద్రబాబు
- రాజ్యాంగంపై సదస్సులో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- ప్రధాని మోదీపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు
- సీజేఐ జస్టిస్ గవాయ్ గొప్ప వ్యక్తి అని కొనియాడిన సీఎం
- సమాన ఓటు హక్కు అంబేడ్కర్ ఇచ్చిన వరం అని వెల్లడి
- 2047 నాటికి భారతీయులు ఉన్నత స్థాయికి చేరతారని ధీమా

**ఒకప్పుడు చాయ్‌వాలాగా జీవితం ప్రారంభించిన నరేంద్ర మోదీ ఈరోజు దేశానికి ప్రధానమంత్రి కాగలిగారంటే అందుకు కారణం భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు.**

(ప్రజా వీక్షణం ప్రతినిధి)

ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం - 75 సంవత్సరాలు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా, జస్టిస్ గవాయ్ సీజేఐగా, జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏపీ హైకోర్టు సీజేగా తమ విధులను నిర్వర్తిస్తున్నామంటే అదంతా రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశమేనని పేర్కొన్నారు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పై చంద్రబాబు ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. జస్టిస్ గవాయ్ మహారాష్ట్రలోని అమరావతి ప్రాంతం నుంచి వచ్చారని గుర్తుచేశారు. అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ ఆయన ఎంతో నిరాడంబరంగా ఉంటారని, ఎల్లప్పుడూ సమానత్వానికి ప్రాధాన్యత కొనియాడారు. "జస్టిస్ గవాయ్ చాలా మంచి మనసున్న వ్యక్తి. ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకునే గొప్ప ప్పలను ఆయన వెలువరించారు" అని చంద్రబాబు అన్నారు.భారతదేశ భవిష్యత్తుపై చంద్రబాబు బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. "ప్రపంచంలోని అనేక దేశాలు యువత కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. కానీ, మన దేశంలో ఆ సమస్య లేదు. అపారమైన మానవ వనరులు మన సొంతం. సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది.

## కొత్త పెట్టుబడుల ప్రకటనపై మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్

- సారీ అండీ... ఇవాళ సండే: మంత్రి నారా లోకేశ్ ఇంట్రెస్టింగ్ ట్వీట్
- ఆదివారం సెలవని, ఇండియా -దక్షిణాఫ్రికా మ్యాచ్ చూస్తున్నానని వెల్లడివిశాఖ సీఐఐ సదస్సు భారీ విజయం సాధించిన నేపథ్యంలో ఈ స్పందనసదస్సులో మూడు రోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలుమొత్తం 613 ఒప్పందాల ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు

(ప్రజా వీక్షణం ప్రతినిధి)

ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఫలించిందని విశ్లేషణలుభారీ పెట్టుబడుల ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారా?... బ్రేకింగ్ న్యూస్.. క్షమించండి, ఈరోజు ఆదివారం మాకు సెలవు!" అంటూ ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది. "ఇండియా-దక్షిణాఫ్రికా మధ్య మ్యాచ్ ఎంతో ఉత్కంఠగా సాగుతోంది. మేం ఆ మ్యాచ్ చూడటంలో బిజీగా ఉన్నాం" అని ఆయన తన ట్వీట్‌లో సరదాగా పేర్కొన్నారు. మిగతా 2లో...



## బీహార్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరే దెప్పుడంటే..!

- పాట్నాలోని గాంధీ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం మరోమారు ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్..!
- సీఎం ఎవరనేదానిపై అధికారికంగా ఇప్పటికీ వెలువడని ప్రకటన

(ప్రజా వీక్షణం ప్రతినిధి)

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నెల 14న ఫలితాలు వెలువడగా, ప్రస్తుతం నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న లేదా 20వ తేదీన బీహార్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇందుకు పాట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. మిగతా 2లో...



## వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులను వేగవంతం

# చేయాలని సూచన

- కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం..
- కొత్తవలసలో థీమ్ సిటీ: మంత్రి నారాయణ
- విశాఖ అభివృద్ధిపై మంత్రి నారాయణ సమీక్షజూన్ నెలాఖరులోగా టిడ్కో ఇళ్ల పంపిణీ పూర్తి చేస్తామని వెల్లడి

(ప్రజా వీక్షణం ప్రతినిధి)



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న మాస్టర్‌ప్లాన్ రోడ్ల పనులను ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

## పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని

# జనసేన ఆగ్రహం



- పవన్ పేషీలో సురేష్ అనే వ్యక్తి ఎవరూ లేరు... వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం:
- జనసేన- వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం- పేషీలో సురేష్ అనే వ్యక్తి లేరని స్పష్టం చేసిన పార్టీ- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ దుష్ప్రచారం అని ఆరోపణ- ఆరోపణలు చేసిన, ప్రచురించిన వారిపై కేసులు పెడతామని హెచ్చరిక
- రంగంలోకి దిగిన జనసేన పార్టీ న్యాయ విభాగం

(ప్రజా వీక్షణం ప్రతినిధి)

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయంపై వైసీపీ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని జనసేన పార్టీ తీవ్రంగా ఆరోపించింది. పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడని, అతడు అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని వైసీపీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఈ నిరాధార ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు జనసేన ఒక ప్రకటనలో వెల్లడించింది.అసలు ఉప ముఖ్యమంత్రి పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేయడం లేదని జనసేన స్పష్టం చేసింది. గతంలోనూ అనేక నిరాధార ఆరోపణలు చేసిన వైసీపీ, ఇప్పుడు ఏకంగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మండిపడింది.

GENERAL NEWS

17 సోమవారం, నవంబర్ 2025

2

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం

దినపత్రిక

# శ్రీలంకపై వన్డే సిరీస్ గెలిచిన పాకిస్థాన్

మొదటిపేజీ తరువాయి

ఒక ద్వైపాక్షిక సిరీస్ విజయాన్నే గొప్పగా చెప్పుకుంటున్నారంటూ ఆయన ఎద్దేవా చేశారు.వివరాల్లోకి వెళ్తే, రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను పాకిస్థాన్ 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ విజయంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శనివారం ఎక్స్ వేదికగా స్పందిస్తూ జట్టును, పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీని అభినందించారు. ఇస్లామాబాద్‌లో పేలుడు ఘటన జరిగినప్పటికీ సిరీస్‌లో పాల్గొన్నందుకు శ్రీలంక ఆటగాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అయితే, షరీఫ్ చేసిన ఈ ట్వీట్‌పై ఆకాశ్ చోప్రా స్పందిస్తూ, "ఒక ద్వైపాక్షిక సిరీస్ గెలవడం మాత్రమే మీకు గొప్పగా చెప్పుకోవడానికి మిగిలినప్పుడు ఇలాగే ఉంటుంది" అంటూ సెటైర్ వేశారు. ఈ ఒక్క వ్యాఖ్యతో ఐసీసీ టోర్నీలలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శనను ఆయన పరోక్షంగా గుర్తుచేశారు.2017లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత పాకిస్థాన్ జట్టు ఇప్పటివరకు ఒక్క ఐసీసీ టోర్నీలోనూ విజేతగా నిలవలేదు. 2021 టీ20 ప్రపంచకప్‌లో సెమీస్, 2022లో ఫైనల్‌లో ఓటమి పాలైంది. ఇక 2023 వన్డే ప్రపంచకప్, 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలలో పాకిస్థాన్ కనీసం గ్రూప్ దశ కూడా దాటలేకపోయింది. ఈ నేపథ్యంలోనే చోప్రా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని జనసేన ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

పవన్ కల్యాణ్ నిబద్ధత, పారదర్శకతపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తించేందుకే ఈ అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని ఆరోపించింది.ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ పేర్కొంది. నిరాధార ఆరోపణలు చేసిన వారిపై, అలాగే నిజానిజాలు నిర్ధారించుకోకుండా వార్తలను ప్రచురించిన వారిపై కూడా కేసులు నమోదు చేసేందుకు తమ పార్టీ న్యాయ విభాగం సిద్ధంగా ఉందని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

# కొత్త పెట్టుబడుల ప్రకటనపై మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నంలో మూడు రోజుల పాటు జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు భారీ విజయం సాధించిన నేపథ్యంలో.. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రానున్నాయని అందరూ ఆశిస్తున్న తరుణంలో లోకేశ్ ఈ విధంగా స్పందించారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడుల వరద పారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కృషితో ఈ సదస్సు విజయవంతమైంది.ఈ సదస్సులో మొత్తం 613 ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ ఒప్పందాల వల్ల భవిష్యత్తులో సుమారు 16 లక్షల మందికి పైగా యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# బీహార్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరేదెప్పుడంటే..!

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే ఈ మైదానంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని సమాచారం. మరోమారు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని ఎన్డీయే కూటమి వర్గాలు పేర్కొన్నాయి. అయితే, నూతన సీఎం ఎవరనే దానిపై ఇప్పటి వరకూ అధికారికంగా ఎన్డీయే కూటమి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

# వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సూచన

మొదటిపేజీ తరువాయి

విశాఖ నగరాభివృద్ధిలో భాగంగా వీఎంఆర్‌డీఏ చేపట్టిన 8 ఎంఐజీ ప్రాజెక్టులతో పాటు రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. నగరానికి ఐకాన్‌గా నిలిచేలా కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, కొత్తవలస వద్ద 120 ఎకరాల విస్తీర్ణంలో ఒక థీమ్ బేస్డ్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. విశాఖ మాస్టర్‌ప్లాన్ డిజైన్‌ను కూడా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ఆయన వివరించారు. నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# నిత్యావసర సరుకులను ఉచితంగా ఇచ్చే సూపర్ మార్కెట్.. ఎక్కడంటే!

**నెలకు రూ.40 వేల విలువైన వస్తువులు ఫ్రీగా**

**తీసుకెళ్లొచ్చుదేశంలో పేదలు ఆకలితో అలమటించే పరిస్థితి**

**ఉండవద్దనే ఉద్దేశంతో ఏర్పాటు**

(ప్రజా వీక్షణం ప్రతినిధి)

వీటికి అదనంగా 700లకు పైగా ఫుడ్ బ్యాంకులు కూడా..దేశంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించే పరిస్థితి ఉండకూడదనే సదుద్దేశంతో కెనడాలో ఒక స్వచ్ఛంద సేవా సంస్థ వినూత్న సూపర్ మార్కెట్లను నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నెలకొల్పిన ఈ సూపర్ మార్కెట్లలో వస్తువులన్నీ ఉచితంగా లభిస్తాయి. తక్కువ ఆదాయం కలిగిన ఉద్యోగస్తులు, విద్యార్థులు, వృద్ధులు.. ఇలా ఎవరైనా ఈ సూపర్ మార్కెట్ కు వచ్చి తమకు కావాలసిన నిత్యావసర వస్తువులను ఉచితంగా పొందవచ్చు. అయితే, ముందుగా ఈ సంస్థలో తమ పేరు, చిరునామా, ప్రభుత్వ గుర్తింపు కార్డులతో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.ప్రతి సభ్యుడు రెండు వారాలకు ఓసారి సుమారు రూ20 వేల విలువైన వస్తువులను ఉచితంగా తీసుకెళ్లే వీలు ఉంటుంది. దీనికి అదనంగా దేశవ్యాప్తంగా 700 ఫుడ్ బ్యాంకులను కూడా రెజీనా సంస్థ ఏర్పాటు చేసింది. ఇతరత్రా పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే, కెనడాలో మొత్తం 5,500ల కంటే ఎక్కువ ఫుడ్ బ్యాంకులు అందుబాటులో ఉన్నాయి. ఈ ఫుడ్ బ్యాంకులలో అర్హులైన వారందరికీ ఉచితంగా ఆహారం అందిస్తారు.

# పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన

మొదటిపేజీ తరువాయి

కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు. "2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగుతాయని టీడీపీ, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది.టీడీపీ కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్ల వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది.గత రెండేళ్ల (2023-24 నుంచి 2025-26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024-25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరం.2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్ర సొంత పన్ను రాబడి ఏటా సగటున 9.87 శాతం పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధి 10.23 శాతంగా నమోదైంది. ఆ గణాంకాలకు, ఇప్పటి వృద్ధికి పొంతన లేదు. మరి ఇంత తక్కువ రాబడి వృద్ధితో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు?ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా దూసుకుపోతున్నది ఒక్క అప్పుల విషయంలోనే. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 2,06,959 కోట్లను అప్పుగా తీసుకుంది లేదా ఒప్పందాలు చేసుకుంది. ఇది గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 62 శాతం అని గణాంకాలు చెబుతున్నాయి" అని జగన్ తన ట్వీట్ లో వివరించారు.

# సామాజిక మాధ్యమాలలో వ్యక్తిత్వ హననం దురదృష్టకరం: చంద్రబాబు

**అంబేద్కర్ అత్యున్నత రాజ్యాంగం రూపొందించారని వెల్లడి**

**మంగళగిరి ఏపీ హైకోర్టు న్యాయవాదుల కార్యక్రమంలో**

**సీఎం ప్రసంగంఆర్థిక సంస్కరణలు దేశ దిశనే**

**మార్చేశాయన్న ముఖ్యమంత్రి**

(ప్రజా వీక్షణం ప్రతినిధి)

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఒక సాధారణ వ్యక్తి మన దేశానికి ప్రధానమంత్రి కాగలిగారంటే, అది మన రాజ్యాంగం కల్పించిన వెసులుబాటు వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళగిరిలో ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..'ప్రజాస్వామ్యం గాడి తప్పినప్పుడు న్యాయ వ్యవస్థ దానిని సరిదిద్దుతోంది. మీడియా రంగంలో ఇటీవల చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. సోషల్ మీడియాలో అందరూ రచయితలే, అందరూ సంపాదకులే. అయితే, సామాజిక మాధ్యమాలను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం దురదృష్టకరం. ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయి. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న మనం ఇప్పుడు నాలుగో స్థానానికి చేరుకున్నాం. వచ్చే ఏడాది మూడో స్థానానికి, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది లక్ష్యం' అని చంద్రబాబు పేర్కొన్నారు.



# ఎర్రకోట పేలుడు.. ఘటనా స్థలంలో సైన్యం బుల్లెట్లు.. విచారణ ముమ్మరం

**ఘటనా స్థలంలో 9 ఎంఎం బుల్లెట్లు స్వాధీనం**

**బుల్లెట్లు భద్రతా సిబ్బందివి కావని నిర్ధారణ**

**రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్ వాడినట్లు గుర్తింపు**

(ప్రజా వీక్షణం ప్రతినిధి)

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై దర్యాప్తు బృందాలు విచారణను వేగవంతం చేశాయి. ఈ కేసులో కీలక ఆధారాలు లభించాయి. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందాలు మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఇవి సైనికులు వాడే 9 ఎంఎం కాట్రిడ్జ్‌లు అని వెల్లడించారు. అయితే, ఆ ప్రదేశంలో ఎలాంటి తుపాకీ లభ్యం కాలేదని స్పష్టం చేశారు.ఘటనా స్థలంలో భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు, భద్రతా సిబ్బందికి అందించిన బుల్లెట్లను పరిశీలించామని, స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు వారికి సంబంధించినవి కావని పోలీసులు ధ్రువీకరించారు. దీంతో భద్రతా బలగాలు వాడే బుల్లెట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై స్పష్టత కోసం స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.సోమవారం ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద జరిగిన ఈ పేలుడులో సుమారు రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్‌ను ఉపయోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ అధికారులు నిర్ధారించారు. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు దాదాపు 40 నమూనాలను సేకరించారు. వీటిలో బుల్లెట్లతో పాటు రెండు వేర్వేరు రకాల పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఉమర్ నబీతో సంబంధం ఉన్న మరికొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కారులో ఇంకా ఎవరైనా ఉన్నారా, పేలుడు పదార్థాలను ఎక్కడ నింపారనే వివరాలను రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.





# చంద్రబాబు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అయితే, లోకేశ్ 'మ్యాన్ ఆఫ్ యాక్షన్': వెనిగండ్ల రాము

**ఏపీని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడంలో చంద్రబాబు,**

**లోకేష్ కృషి అద్వితీయమన్న రాము**

**విశాఖ సీఐఐ సదస్సు ద్వారా రూ.13.25 లక్షల కోట్ల**

**పెట్టుబడులకు ఒప్పందాలు**

**16 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం**

**జగన్ విధ్వంసకర విధానాలతో వెళ్లిన కంపెనీలు సైతం**

**తిరిగి వస్తున్నాయని వెల్లడి**

(ప్రజా వీక్షణం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి, వ్యూహాత్మక పనితీరు అద్వితీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రశంసించారు. వారి అవిశ్రాంత శ్రమ వల్లే రాష్ట్రానికి పెట్టుబడుల వర్షం కురుస్తోందని ఆయన అన్నారు. చంద్రబాబు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అయితే, లోకేశ్ 'మ్యాన్ ఆఫ్ యాక్షన్' అని రాము అభివర్ణించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.విశాఖపట్నంలో నిన్న ముగిసిన సీఐఐ భాగస్వామ్య సదస్సు చారిత్రాత్మక విజయం సాధించిందని రాము కొనియాడారు. "సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పడుతున్న కష్టం ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోంది. దేశ, విదేశాల నుంచి ఎందరో పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. వేల మందిని సమన్వయపరిచి ఇంత పెద్ద సదస్సును విజయవంతం చేయడం అసాధారణ విషయం. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల సదస్సులో భోజనాల కోసం కొట్టుకున్న దుస్థితిని చూశాం. కానీ ఇప్పుడు, కేవలం రెండు రోజుల్లో రూ. 13,25,716 కోట్ల విలువైన 613 ఒప్పందాలు కుదిరాయి. దీని ద్వారా 16,13,188 ఉద్యోగాలు రానున్నాయి. ఇది చంద్రబాబు, లోకేశ్ నాయకత్వ పటిమకు, వారి విజన్‌కు నిదర్శనం" అని ఆయన వివరి ంచారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వ విధ్వం సకర విధానాల కారణంగా రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి ప్రఖ్యాత కంపెనీలు సైతం ఇప్పుడు తిరిగి వస్తున్నాయని రాము తెలిపారు. "చంద్రబాబు అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, లోకేశ్ అమలు చేస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలకు ఆకర్షితులై ఆ కంపెనీలు మళ్ళీ ఏపీ వైపు చూస్తున్నాయి. ఇతర రాష్ట్రాలు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటుంటే, మనం ఒక అడుగు ముందుకేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో అనుమతులను వేగవంతం చేస్తున్నాం. స్పష్టమైన పాలసీలు, సింగిల్ విండో విధానం పరిశ్రమలను ఆకర్షించడానికి ప్రధాన కారణాలు" అని ఆయన పేర్కొన్నారు."నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలను హైదరాబాద్ కు తీసుకొచ్చి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుంచిన వ్యక్తి చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా %జ××% భాగస్వామ్య సదస్సు నిలిచింది.



ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించింది. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టాయి" అని వివరించారు.పెట్టుబడుల వికేంద్రీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర అనే తేడా లేకుండా మూడు ప్రాంతాలకూ సమానంగా పరిశ్రమలు వచ్చేలా మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. "గతంలో హైదరాబాద్‌కు జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజాలను తీసుకొచ్చి ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధిలో నిలిపిన ఘనత చంద్రబాబుది.

# ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సిఐఐ సమ్మిట్

## - టిడిపి మీడియా కోఆర్డినేటర్ సతీష్ బాబు

**అమలాపురం, నవంబర్ 16 (ప్రజా వీక్షణం విలేఖరి) :**

ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంతవ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సిఐఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు తెలిపారు.ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ పై గ్లోబల్‌దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందని ఆయన అన్నారు. ఆదివారం నాడు అమలాపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబుమరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారని అన్నారు.రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రిలోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారని తెలిపారు.ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టాయని తెలిపారు.ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెట్టుబడులకుఅన్ని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు ఆకర్షణకు ప్రధాన కారణంగా ఆయన అభిప్రాయపడ్డారు.రెండు రోజుల్లోనే భారీ ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకొని పెట్టుబడుల వర్షం కురిపించడం చంద్రబాబు, లోకేష్ కి పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజన్ ను చూపిందని అన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు, 16, 13,188 ఉద్యోగాలురావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అని పేర్కొన్నారు. అంచనాలకు మించి పరిశ్రమలు ఏపీ వైపు పరుగెత్తి రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలోఅభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని నిరూపించిందన్నారు.సదస్సుకు ఒక రోజు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల వరద మొదలైందని, రూ.3,65,304 కోట్లు పెట్టుబడులతో 1,26,471 ఉద్యోగావకాశాలు సృష్టించే 35 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందంకుదుర్చుకోవడం చూస్తుంటే ప్రభుత్వంపై పారిశ్రామిక వేత్తలలో విశ్వాసం ఎలా ఉందో తేటతెల్లమైందని అన్నారు. తొలి రోజు ఒక్కరోజే రూ.8.26 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు, వాటి ద్వారా 12.05 లక్షలఉద్యోగాలు నమోదవడం ఏపీ అభివృద్ధికి గట్టి బలం అన్నారు. ఏపీ సీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపిందని సతీష్ బాబు చెప్పారు. జగన్ రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి కంపెనీలు సైతం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయని ఆయన తెలిపారు.



పెటుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా వెళ్లడం.. ఇదిప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోస్టాఫ్ వంటి టెక్ దిగ్గజాలను హైదరాబాద్ కు తీసుకొచ్చి అభివృద్ధిలోరాష్ట్రాన్ని ముందుంచిన వ్యక్తి చంద్రబాబు అని, నేడు కూడా ప్రతి ప్రాంతానికో ప్రధాన పరిశ్రమను తీసుకొచ్చి అభివృద్ధిలో ముందుంచుతున్నారని ఆయన ప్రశంసించారు. సిఐఐ సమ్మిట్ పవర్ సెక్టార్లో కుదుర్చుకున్న అధిక శాతం పెట్టుబడులు రాయలసీమకే రావడం, రాయలసీమ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతోందని అన్నారు.డ్రోన్, రెన్యూవబుల్ ఎనర్జీ, మాన్యుఫ్యాక్చరింగ్, టాక్స్ టైల్ హబ్ గా రాయలసీమను, క్వాంటం,ఆక్వా, పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీయల్ హబ్, హార్టికల్చర్, పెట్రో కెమికల్, ఎడ్యుకేషన్, హెల్త్, మెడికల్‌హబ్ గా కోస్తాంధ్రను, డేటా టెక్, ఐటీ, ఏఐ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ హబ్ గా ఉత్తరాంధ్రఅభివృద్ధి చెందుతుందని అన్నారు. సిఐఐ సదస్సులో ప్రతి జిల్లాకి ప్రాధాన్యత లభించిందని, ప్రతి జిల్లాకు పరిశ్రమలను తీసుకొచ్చారని, ఇదే అసలైన పెట్టుబడుల వికేంద్రీకరణ అంటే అని సతీష్ బాబు వ్యాఖ్యానించారు.సదస్సు విశాఖలోనే జరిగి ఉండవచ్చు... కానీ పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేశారని చెప్పారు.ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్‌ఎంఈ పార్కును ఏర్పాటు చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు స్పష్టమైన ప్రణాళికతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని టిడిపి మీడియా కోఆర్డినేటర్ సతీష్ బాబు తెలిపారు.

# వీర మహిళల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసిన - ఎమ్మెల్యే బొమ్మిడి

**నర్సాపురం నవంబర్ 16 ప్రజా వీక్షణం ప్రతినిధి**

నరసాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో, నవంబర్ 17న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పుట్టినరోజు పురస్కరించుకొని ఈ రోజు సాయంత్రం కేక్ కట్టింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గంలోని జనసేన, టిడిపి, బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకర్ అందరికీ తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# తిరుమల శ్రీవారి సేవల ఫిబ్రవరి కోటా... పూర్తి షెడ్యూల్ ఇదే!

### 2026 ఫిబ్రవరి నెలకు సంబంధించిన శ్రీవారి దర్శన, సేవల కోటాను ప్రకటించిన టీటీడీనవంబర్ 18న ఆర్జిత సేవల ఎలక్ట్రానిక్ డిప్ నమోదు ప్రక్రియ ప్రారంభంనవంబర్ 21న కల్యాణోత్సవం,ఊంజల్ సేవ, వర్చువల్ సేవల టికెట్ల విడుదల

**(ప్రజా వీక్షణం విలేఖరి) :**

వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక దర్శన టోకెన్లు 24న అందుబాటులోకిప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు,'దుల కోటాను నవంబర్ 25న విడుదల చేయనున్న టీటీడీఅన్ని బుకింగ్‌లు టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే చేసుకోవాలని స్పష్టీకరణతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని 2026 ఫిబ్రవరి నెలలో దర్శించుకోవాలని భావిస్తున్న భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన వివిధ రకాల దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసే తేదీల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి, తమ ప్రణాళికకు అనుగుణంగా టికెట్లను బుక్ చేసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ మొత్తం నవంబర్ 18న ప్రారంభం కానుంది.

**నవంబర్ 18న ఆర్జిత సేవల ఎలక్ట్రానిక్ డిప్**

తిరుమల శ్రీవారికి నిర్వహించే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన ఉంటుంది. ఈ సేవా టికెట్లను టీటీడీ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తుంది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఈ సేవల కోటా కోసం నవంబర్ 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి భక్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ నమోదు ప్రక్రియ నవంబర్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఎలక్ట్రానిక్ డిప్‌లో టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు రుసుము చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

**నవంబర్ 21, 24 తేదీల్లో వివిధ టికెట్ల విడుదల**

నవంబర్ 21వ తేదీ ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటికి సంబంధించిన దర్శన స్లాట్ల కోటాను అందుబాటులో ఉంచుతుంది.ఇక నవంబర్ 24వ తేదీన పలు ముఖ్యమైన దర్శన టోకెన్లను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి కోసం ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది.

**నవంబర్ 25న ప్రత్యేక ప్రవేశ దర్శనం, గదుల కోటా**

భక్తులు అత్యధికంగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను నవంబర్ 25వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. దర్శన టికెట్లతో పాటు వసతి సౌకర్యం కూడా ముఖ్యమే కాబట్టి, తిరుమల మరియు తిరుపతిలో గదుల కేటాయింపునకు సంబంధించిన ఆన్‌లైన్ కోటాను కూడా నవంబర్ 25న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. భక్తులు శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు, గదుల బుకింగ్ కోసం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ను మాత్రమే సంప్రదించాలని, నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ కు కోటి రూపాయల విరాళం ప్రకటించిన మంత్రి సుభాష్

### శెట్టి బలిజలకు అండగా ఉంటా జాతి కష్టాలు తీర్చేందుకు ఎస్ ఏ ఎఫ్ స్థాపన. యాశించవద్దు.. కష్టపడి సాధిద్దాం పార్టీలు చూడం.. కష్టాన్ని చూస్తాం. శెట్టిబలిజిగా పుట్టినందుకు గర్విస్తున్నా.. జీవితాంతం టిడిపిలోనే . . లోకేష్ టీమ్ లోనే ఉంటా పేదరిక నిర్మూలనకు పోరాటం చేస్తా ఎకరాలు పోయినా నికరంగా ఉంటాను శెట్టిబలిజలు దేశంలో ఎక్కడున్నా బీసీలుగా గుర్తించాల్సిందే నా జీవితం ప్రజాసేవకే అంకితం.. శెట్టిబలిజల వన సమారాధనలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

**అమలాపురం, నవంబర్ 16 (ప్రజా వీక్షణం విలేఖరి) :**

సుభాష్ అనే నేను.. జీవించి ఉన్నంతవరకు జాతిలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటానని, అలాగే రాష్ట్ర ప్రజలకు ఏ కష్టం కలిగినా ముందు ఉంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భరోసా నిచ్చారు. ఆదివారం అమలాపురంలోని సత్తెమ్మ తల్లి ఆలయం ఆవరణలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల 4 వ శెట్టిబలిజ వన కార్తీక సమారాధన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సుభాష్ పాల్గొని సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు రెండు రాష్ట్రాల్లో ఉన్న శెట్టిబలిజలను ఒకే వేదికగా తీసుకొచ్చి వారిలో ఐక్యత నింపే ఉద్దేశంతో, ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశామన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి లక్షలాదిగా తరలి వచ్చిన కుటుంబ సభ్యులను చూసి మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఐక్యంగా ఉంటూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ చైతన్యం కలిగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తరలి వచ్చిన అశేష జన సందోహంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కోలాహలంగా, పండుగ వాతావరణంలా మారింది. యువత కేరింతలు, బాణా సంచాలతో సభా ప్రాంగణం అంతా జాతర వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడితే జాతి సభ్యులు కొండంత అండగా నిలబడి ఓదార్పునిచ్చారన్నారు. మీ అండ, కొండంత బలం చూసి దిగివచ్చిన గత ప్రభుత్వం కేసులు ఎత్తివేసింది అన్నారు. జాతి ప్రజలు శాసించే వారిగా ఉండాలి కానీ.. యాచించే వారిగా కాదన్నారు. అన్యాయంగా కేసుల్లో ఇరికించి బాధల్లో ఉన్న తన పక్షాన నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. నా ఈ జీవితం ప్రజాసేవకేనని, ఈ అధికారం ప్రజల రుణం తీర్చుకునేందుకేనని అన్నారు. గత ప్రభుత్వ అక్రమ కేసుల నుంచే ఈ ఆత్మీయ కలయిక, ఎస్ ఏ స్థాపన జరిగిందన్నారు. శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ (ఎస్ ఏ ఎఫ్ ) స్థాపించి, వ్యక్తిగతంగా కోటి రూపాయలు నిధులు విరాళం ప్రకటించారు మంత్రి. వారం రోజుల్లో ఈ నిధులను ఎస్‌ఐఎఫ్ అకౌంట్ లో జమ చేస్తానన్నారు. ఎకరాలు పోయినా నికరంగానే ఉంటాను.. ఆస్తులు అమ్మయినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాను.. అంటూ నొక్కి ఒక్కా నించారు. కొంతమందిలా జాతిని తాకట్టు పెట్టే రకం తాను కాదని, ఎస్ ఏ ఎఫ్ ద్వారా జాతిలో పేదరిక నిర్మూలనకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా అంటూ ప్రోత్సహించారు. శెట్టిబలిజగానే పుట్టాను.. శెట్టి బలిజిగానే చస్తాను.. మళ్లీ జన్మ ఉంటే శెట్టిబలిజ గానే పుడ తాను.. అంతే తప్ప జాతిని కించపరిచే కొంత మందిలా ఉండబోనన్నారు. శెట్టిబలిజ జాతి గౌరవ నిలబెట్టిన దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాల సాధనకు కృషి చేద్దామన్నారు. నేను తప్పు చేస్తే మీరు ఎప్పుడైనా ప్రశ్నించవచ్చు.. మంచి కుటుంబం,ప్రేమగా చూసుకునే మీరంతా అండ ఉండగా మంచి పనులకు వెనకాడ బోను అన్నారు. తనకు రాజకీయ జీవితం ప్రసాదించిన తెలుగుదేశం పార్టీలోనే.. లోకేష్ టీమ్ లోనే కొనసాగుతానని ప్రకటించారు. గుండెల్లో పెట్టుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించిన రామచంద్రపురం నియోజవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు రుణం తీర్చుకుంటానన్నారు. సాధారణ కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, మంత్రిగా నిలబెట్టిన రామచంద్రపురం నియోజవర్గం ప్రజలకు, రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. పదవులు ఉన్నా..లేకున్నా నేను మీ వెంటే ఉంటా.. మీ అందరి రుణం తీర్చుకుంటా.. మీలో ఒక్కడిగా ఉంటా..




అన్ని కులాలను కలుపుకుంటా.. జాతి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తా అంటూ నినదించారు. గత 15 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కష్టంలో ఎవరున్నా పార్టీ చూడకుండా వ్యక్తిగతంగా ఆదుకుంటామన్నారు. తనను అణచివేసేందుకు కొన్ని రాజకీయ శక్తులు పనిచేసాయని, మీ అందరి ఆశీర్వాదం, సహకారంతో రాష్ట్ర క్యాబినెట్లో స్థానం దక్కిందన్నారు. బీసీల సామాజిక భద్రత కోసం బీసీల రక్షణ చట్టానికి రూపకల్పన జరుగుతుంది అన్నారు. మద్యం షాపుల కేటాయింపుల్లో గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాఇంచామన్నారు. దేశంలో శెట్టిబలిజలు ఎక్కడ ఉన్నా బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. దేశ భవిష్యత్తులో యువతే కీలకమని, వారు సన్మార్గంలో ఉండి జాతిని, సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏ రంగంలో ముందుకెళ్లాలన్నా విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, జాతిలో చదువుకోలేని పేదవారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ చేస్తే తమ సహాయ, సహకారాలు ఉంటాయని ప్రకటించారు. శెట్టిబలిజల వన సమారాధనను ఒక పండుగలా నిర్వహిస్తున్నామన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, శెట్టి బలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు తదితరులు మాట్లాడుతూ శెట్టిబలిజ జాతి కోసం మంత్రి సుభాష్ చేస్తున్న సేవలను కీర్తించారు. ఆనాడు శెట్టిబలిజల అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి, కుడుపూడి సూర్య నారాయణ వంటి మహనీయులు కృషి చేయగా వారి బాటలో ఈ తరం శెట్టిబలిజ జాతి ముద్దుబిడ్డ మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. శెట్టిబలిజలకు రాజ్యాధికారం దిశగా కృషి జరుపుతామని అన్నారు. తొలుత శెట్టిబలిజ జాతి పితామహుడు కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూజా కార్యక్రమంతో ప్రారంభమైన ఈ ఆత్మీయ సమ్మేళనం ఆద్యాంతం కోలాహలంగా జరిగింది. తొలుత మంత్రి సుభాష్ ను అమలాపురం మెయిన్ రోడ్డు మీదుగా భారీ ఊరేగింపుతో, బాణా సంచాలతో ఘనంగా సభా వేదిక వద్దకు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ నాయకులు సంఘ నాయకులు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ కూడిపూడి సూర్య నారాయణరావు, పెచ్చెట్టి చంద్రమౌళి, సివిల్ సప్లై డైరెక్టర్ కడలి ఈశ్వరి, పెచ్చెట్టి విజయలక్ష్మి, గుత్తుల సాయి, వాసంశెట్టి చినబాబు, చొల్లంగి వేణుగోపాల్, వాసంశెట్టి రాజేశ్వరరావు, పెంకె శ్రీనివాస బాబా, మట్టపర్తి నాగేంద్ర, చొల్లగి వెంకటరమణ, తదితరులు పాల్గొని మాట్లాడారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# ఆధ్యాత్మిక శోభతో అయ్యప్పస్వామి ఊరేగింపు

## - స్వాములకు నలభై ఒక్క రోజులు నిత్యాన్నదానం

**విశాఖ/ మధురవాడ ( ప్రజా వీక్షణం ప్రతినిధి) నవంబర్ 15:**

గ్రేటర్ విశాఖ ?పి.ఎం.పాలెం సమీపంలో అయ్యప్పస్వామి ఊరేగింపు కార్యక్రమం ఆదివారం నాడు ఘనంగా జరిగింది. పోతిన పరుశురాం గురుస్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో ఈ వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేరళలోని శబరిమలలో మండల దీక్ష ప్రారంభమైన సందర్భంగా, మాలధారణ చేపట్టిన స్వాములతో కలిసి స్వామివారి ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించారు. గురుస్వామి పోతిన యల్లాజి మాట్లాడుతూ..మాలధారణ చేసిన స్వామియులందరూ పేట తుళ్ళి చేపట్టి ఉత్సాహంగా స్వామివారిని ఊరేగించారని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు నాలుగు వేల మందికి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాంప్రదాయ పద్ధతిలోకేరళ వాయిద్యాల నడుమ జరిగిన ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారని, భక్తులందరూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారని ఆయన తెలిపారు. ?ప్రతి ఏటా పోతిన పరశురాం గురుస్వామి పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా, ఈ సంవత్సరం కూడా మాలధారణ చేసిన స్వామీలకు 41 రోజుల పాటు నిత్యాన్నదానం చేపడుతున్నారు.



# టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తా.. వీరబాబు

**కాట్రేనికోన, (ప్రజా వీక్షణం ప్రతినిధి)**

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తాను శాయాశక్తుల కృషి చేస్తానని బ్రహ్మ సమేద్యం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కాలాడి వీరబాబు పేర్కొన్నారు ఇటీవల నూతనంగా ఎంపిక చేసిన గ్రామ కమిటీలో ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నుంచి వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు కార్యకర్తలకు, అభిమానులకు,ప్రజలకు తెలియజేసేందుకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు,అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్రేమ పథకాలను అందించేందుకు అది నాయకులు సూచనలు తీసుకుంటున్నారు, తనపై నమ్మకంతో గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎంపిక చేయ్యడం పట్ల ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు, కాట్రేనికోన మండల టీడీపీ అధ్యక్షుడు చెల్లి సురేష్,కూటమి నాయకులు దాట్ల పవన్,సంగాని వెంకటేష్,లకు కృతజ్ఞతలు తెలిపారు



# మత్స్యకారుల అభివృద్ధి ప్రదాత బొమ్మిడి నాయకర్ పుట్టినరోజు వేడుకలు జిల్లా మత్స్యకార అధ్యక్షులు మైలా వసంతరావు

**నర్సాపురం నవంబర్ 16 ప్రజా వీక్షణం ప్రతినిధి**



నరసాపురం జనసేన శాసనసభ్యునిగా విజయం సాధించినప్పటి నుండి ప్రజలతో మమేకమై కులం మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా మత్స్యకారుల అభివృద్ధి ప్రదాత బొమ్మిడి నారాయణ నాయకర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉభయగోదావరిజిల్లా మత్స్యకార అధ్యక్షులు మైలా వసంతరావు మాట్లాడుతూ గతంలో ఎంతో మందిని చూశాం కానీ ఇటువంటి నాయకుడిని చూడటం చాలా అరుదని అలాగే నర్సాపురం నియోజకవర్గాన్ని ఏరకంగా అభివృద్ధి చేయాలి ప్రజల అవసరాలు ఎలా తీర్చాలి నియోజవర్గ సమస్యలు అన్నిటిపై అవగాహనతో ముందుకు దూసుకుపోతున్న నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నారాయణ నాయకర్ అని వసంతరావు అన్నారు తుఫాను వచ్చిన సందర్భంగా ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రతి మత్స్యకారుడికి అలాగే తీర ప్రాంత ప్రజలందరికీ దగ్గరుండి తనదైన శైలిలో ప్రభుత్వంతో మాట్లాడి నిత్యవసర సరుకులు ఏర్పాటుచేసిన ఘనత బొమ్మిడి నారాయణ నాయకర్ కే దక్కుతుందని ఉభయగోదావరి జిల్లా మత్స్యకార అధ్యక్షులు మైలా వసంతరావు అన్నారు .ఎమ్మెల్యే బొమ్మిడి నారాయణ నాయకర్ పుట్టినరోజు కేక్ కట్ చేయించి పార్టీ నాయకులకు వీర మహిళలకు నియోజకవర్గ ప్రజలకు ఆయనను ఆశీర్వచనాలతో అభినందించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పలు ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# త్వరితిన ప్రధాన రహదారుల నిర్మాణం: ఎమ్మెల్యే దాట్ల సుంకరపాలెం రహదారికి భూమి పూజ

**తాళ్లరేవు, నవంబర్ 16 (ప్రజా వీక్షణం విలేఖరి):**



ముమ్మిడివరం నియోజకవర్గం లోని ప్రధాన రహదారులు నిర్మాణం చేయడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు అన్నారు. రూ. కోటి 80 లక్షలతో మండలంలోని సుంకరపాలెం లో నిర్మిస్తున్న ప్రధాన రహదారి పనులకు ఆయన ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014లో ఈ ప్రాంతంలో 10 మీటర్ల సిసి రోడ్డు వేశామని, అప్పటినుంచి వైకాపా ప్రభుత్వం ఒక్క సీసీ రోడ్డు నిర్మించలేదని అన్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలో అయినాపురంలో రూ. 3 కోట్లు, ఐ పోలవరం లో రూ. 60 లక్షలు, తాళ్లరేవు మండలానికి రూ. కోటి 80 లక్షలు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సుంకర పాలెంలో రహదారికి ఇరువైపులా ప్రజలు నడిచి వెళ్లడానికి వీలుగా ప్లాట్ ఫామ్ నిర్మించ నున్నట్లు తెలిపారు. జంక్షన్లో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి పుదుచ్చేరి ప్రభుత్వంతో చర్చించినట్లు తెలిపారు. ఈ రహదారికి అనుసంధానంగా డ్రైనేజీ నిర్మించ నుందని అన్నారు. రవి కళాశాల ఎదురుగా మరో 190 మీటర్ల డ్రైన్ ప్రభుత్వం నుంచి మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ నిర్మాణాలు సక్రమంగా జరగడానికి రోడ్డు పక్కన ఉన్న ఆక్రమణలు తొలగించడానికి ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ డీఈ శ్రీనివాస్, ఏఈ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ నిధుల నుంచి రూ.3 కోట్ల 60 లక్షల అంచనా విలువతో తాళ్ళరేవు, కాజులూరు మండలాల్లో రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా తాళ్ళరేవు మండలంలోని సుంకరపాలెం రహదారికి రూ. కోటి 80 లక్షలు మంజూరయిందని వివరించారు. ఈ నిధులతో సుంకరపాలెం జంక్షన్ నుంచి 500 మీటర్ల సి.సి. రోడ్డు అనంతరం 2 కిలోమీటర్ల తారు రోడ్డు( బి.టి.) నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ మోపూరి వెంకటేశ్వరరావు, సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, లచ్చిపాలెం సొసైటీ అధ్యక్షులు మోపూరి రెడ్డి నాయుడు, డి.సి.చైర్మన్ వేగేశ్న భాస్కర రాజు, తెదేపా మండల అధ్యక్షులు ధూళిపూడి వెంకటరమణ (బాబి) , ఆకెళ్ళ నాగేశ్వరరావు, గుంటముక్కల సూరిబాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, టేకుమూడి లక్ష్మణరావు, జక్కల ప్రసాద్ బాబు, మోర్త అర్జునరావు, గోవలంక సర్పంచ్ కోరుకొండ సింహాద్రమ్మ, ముత్యాల జయలక్ష్మి, హనుమంతరావు, దొరబాబు, సతీష్, అశోక్, స్థానిక తెదేపా కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కాట్రేనికోన, (ప్రజా వీక్షణం ప్రతినిధి)**

దక్షిణ కాశీగా పేరుపొందిన పవిత్ర కుండలేశ్వరం పుణ్యక్షేత్రానికి భారీ ఎత్తున భక్తులు,యాత్రికులు తరలి వస్తుండగా, వారి భద్రత కోసం పోలీసులు సమగ్ర ఏర్పాట్లు చేపట్టారు.ఈ సందర్భంగా కాట్రేనికోన ఎస్ఐ అవినాష్ మాట్లాడుతూ పుణ్యక్షేత్రానికి వచ్చి స్వామివారిని దర్శించుకునే భక్తులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు,ఏ విధమైన అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసు విభాగం,దేవాదాయ శాఖ అధికారులు లేదా అన్నసమారాధన కమిటీ సభ్యులకు తెలియజేయలన్నారు,కార్తీక మాసంలో చివరి రోజులు కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందన్నారు,భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా చోరీలు,ఇతర నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. కుండలేశ్వరం పుష్కర్ ఘాట్,ఆలయం ప్రాంగణం,ప్రధాన రహదారి వంటి కీలక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించామన్నారు,అదే విధంగా ప్రభుత్వ,ప్రైవేటు భవనాల్లో అమర్చిన సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని,పుణ్యక్షేత్ర సమీపంలో ఎలాంటి అనుమానాస్పద కదలికలు చోటు చేసుకున్నా వెంటనే గుర్తించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు.యాత్రికులకు ఏ చిన్న ఇబ్బంది కలిగినా వెంటనే తమ వద్దకు రావాలని,సేవాభావంతో పని చేస్తున్న పోలీసులు, దేవాదాయ సిబ్బంది ఎల్లప్పుడూ భక్తుల పక్కనే ఉంటారని పేర్కొన్నారు.శాంతి,భద్రత ప్రధాన లక్ష్యాలుగా పుణ్యక్షేత్రంలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.పుష్కర్ ఘాట్ వద్ద సోమవారం,గురువారం రోజుల్లో ప్రత్యేక



విభాగాలు విధులు నిర్వర్తిస్తున్నాయని, అత్యవసర విభాగాలు ఫోన్ ద్వారా 24 గంటలు అందుబాటులో ఉన్నాయని ఎస్ఐ అవినాష్ భక్తులకు సూచించారు.

# ఉధృతంగా కోటి సంతకాల ఉద్యమం

**విశాఖ/మధురవాడ (ప్రజా వీక్షణం ప్రతినిధి) నవంబర్ 16:**

'ప్రజా వైద్యం–ప్రజల హక్కు' అన్న నినాదంతోనే వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని, ఎన్నికల దృష్ట్యా కాని మరే ఇతర ఉద్దేశంతోనో చేయడం లేదని విజయనగరం జిల్లా పరిషత్ అధ్యక్షుడు,భీమిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు స్పష్టం చేసారు. వైసీపి భీమిలి ఎస్.ఇ.సి సభ్యుడు,మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు అధ్యక్షతన గ్రేటర్ విశాఖ జోన్ 2 ఐదవ వార్డు మారికవలస రాజీవ్ గృహకల్ప కోలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ పేద, మద్య తరగతి ప్రజానీకానికి ఉచిత వైద్య సేవలందించాలని, పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యనందించాలన్న సంకల్పంతో ఒకేసారి 17 వైద్య కళాశాలల ఏర్పాటుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూనుకుంటే నేడు కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయదలచిందని,ఇదే జరిగితే ప్రభుత్వం నడపాల్సిన వైద్య కళాశాలలు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లి పేద విద్యార్థులకు ఎన్నడూ వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉండదని అన్నారు. కూటమి నాయకులే ఈ ప్రైవేటీకరణ పై ప్రజలలో స్పష్టమైన వ్యతిరేకత ఏర్పడిందని వ్యక్తపరుస్తున్నా.. ప్రభుత్వ పెద్దలలో మాత్రం మార్పు రాలేదని అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ కోటి సంతకాలను సేకరించి గవర్నర్ కు అందజేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు వైసీపీ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు,వార్డు మహిళా అధ్యక్షురాలు బందారు శివలక్ష్మి, జె.యస్ రెడ్డి, రిషికేష్, జోజోబాబు కొండమ్మ, వంకర అప్పారావు, జ్యోతీష్,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# 72వ సహకార వారోత్సవాలలో పాల్గొన్న - ఎమ్మెల్యే దేవ వరప్రసాద్


**రాజోలు నవంబర్ 16 (ప్రజా వీక్షణం విలేఖరి):**

72వ అఖిల భారత సహకార వారోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్.రాజోలు నియోజకవర్గంలోనివుయ్యూరి వారి మెరక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు దేవ వరప్రసాద్ విచ్చేసిన సందర్భంగా సహకార సంఘాల జెండాను ఎగురవేసి అనంతరం ప్రతిజ్ఞ చేశారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేవ వరప్రసాద్ మాట్లాడుతూ సహకార సంఘాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవశ్యకత ఉందని అన్నారు. రాజోలు నియోజకవర్గంలో 26 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉన్నాయని, వాటికి 26 మంది చైర్మన్ లు, 52 మంది డైరెక్టర్లను నియమించుకోవడం జరిగిందని, వీరందరూ కూడా సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని అదే విధముగా పెండింగ్ లోన్స్ ను క్లియర్ చేసుకొని డిపాజిట్లు పెంచుకోవాలని సూచించారు.రైతుకు మేలు చేసే విధముగా పని చేయాలని ఎరువులు, పశువులు దాణా వంటివి రైతులకు అందించాలని అన్నారు. సహకార సంఘాల ద్వారా వచ్చే లబ్ధిని రైతులకు తెలియజేయాలన్నారు. అదే విధంగా సంఘాలలో ఉన్నటువంటి సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకొని వెళ్లి వాటికి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.అనంతరం పశువుల దాణా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
17 సోమవారం, నవంబర్ 2025
5
www.prajaveekshanam.in

# తెలగా(కాపు) అభ్యుదయ సంఘం కార్తీక వన సమారాధన...



**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి,ఎమ్ ఎల్ సి లు తోట త్రిమూర్తులు,పేరాబత్తుల రాజశేఖరం**

యానాం నవంబర్ 16 ప్రజా వీక్షణం విలేఖరి

యానాం నియోజకవర్గం తెలగా (కాపు) అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో కాపు కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సుంకరపాలెం గోపాల్ నగర్ బైపాస్ జంక్షన్ వద్ద నున్న పెద్దిరెడ్డి కృష్ణ వినాయక రావు యానాం కాపు కళ్యాణ మండపం వద్ద యానాం తెలగా అభ్యుదయ సంఘం అధ్యక్షులు కాటంశెట్టి వెంకట రామ్మూర్తి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యానాం శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఎమ్ ఎల్ సి లు తోట త్రిమూర్తులు, పేరాబత్తుల రాజశేఖరం ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కాపు సోదరులు కుటుంబ సమేతంగా హాజరై సందడిగా గడిపారు. తొలుత పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ఉసిరి చెట్టు వద్ద కార్తీక దామోదరునికి యర్రంశెట్టి రమణ మూర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక సహపంక్తి వనభోజనాలు చేశారు .వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలు,ఆటల పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. విజేతలకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ది యానాం తెలగా కాపు అభ్యుదయ సంఘ కమిటీ సభ్యులు,కాపు నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ సేవా భావం కలిగిండాలి - బొమ్మిడి సునీత నాయకర్

నర్సాపురం నవంబర్ 16 ప్రజా వీక్షణం ప్రతినిధి

ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్, ఎమ్మెల్యే నాయకర్ సతీమణి బొమ్మిడి సునీత నాయకర్ అన్నారు. నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రభుత్వ విప్, నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నాడు ఆమె పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా, పాలకొల్లు లోని రాహుల్ సామాజిక వృద్ధాశ్రమంలో వృద్దులు మరియు, అనాధల మధ్య కేకు కోసి నాయకర్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం వృద్దులకు, అనాధలకు పండ్లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. కొంత సమయం ఆశ్రమంలో వృద్దులతో కలిసి గడిపి వారి వివరాలను మరియు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని, వృద్దుల పట్ల ప్రేమ చూపించాలని అన్నారు. మనం సంపాదించిన దానిలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు వెచ్చించాలని అన్నారు. అనాధాశ్రమంలో ఎమ్మెల్యే నాయకర్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బొమ్మిడి సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో రస్తుంబాద గ్రామ సర్పంచ్ బందెల రవీంద్ర భారతి, కౌన్సిలర్ బొమ్మిడి సూర్య కుమారి, కొప్పాడ కృష్ణవేణి, వల వల సావిత్రి, కొప్పాడ మీనాక్షి, కొప్పాడ ఝాన్సీ రాణి మరియు నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి పెమ్మాడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి తీరంలో పూర్వ విద్యార్థుల సందడి

తాళ్లరేవు, నవంబర్ 16( ప్రజా వీక్షణం విలేఖరి):

తాళ్లరేవు శ్రీ నామన వెంకాయమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మండలంలోని గోపులంక గోదావరి తీరంలో సందడి చేశారు. కార్తీక మాసం చివరి ఆదివారం మిత్రులంతా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. యోగక్షేమాలు, కుటుంబ, పరిస్థితులు ఒకరికొకరు పంచుకున్నారు. 50 ఏళ్లు దాటినా వారంతా ఆటపాటలతో సరదాగా గడిపారు. ఆనాటి చదువుకున్న మిత్రులు లలో పేదలు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా నిలవాలని నిర్ణయించారు. ఇటీవల మృతి చెందిన మిత్రులు, మిత్రుల బంధువులకు సంతాపం తెలియజేశారు. తీవ్ర కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఒక స్నేహితునికి అన్ని విధాల బరోసా నిలవాలని ఆలోచన చేశారు. ఈ సందర్భంగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ ఉద్యోగిగా సేవలందిస్తూ అవార్డు అందుకున్న స్నేహితుడు అత్తిలి శ్రీనివాస్ ను అభినందించి ఘనంగా సత్కరించారు. కార్తీక సమారాధనకు స్థలాన్ని సమకూర్చి, సహకరించిన స్థానిక నాయకులు వేగేశ్న శ్రీనివాస రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఒంటితాడి పంచాయతీ సర్పంచ్ నల్లి బ్రహ్మాజీ, తాళ్లరేవు మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, కాటాడి రమేష్, అద్దేపల్లి సత్తిరాజు, పోతుల శ్యామ్ సుందర్, నరాల సత్తి రాజు, పాలెపు ప్రసాద్, తొత్తరమూడి సత్యనారాయణ, పితాని శ్రీనివాస్, దంగేటి రాంబాబు, మారుపూడి నూకరాజు, బొంతు శ్రీనివాస్, పంపన బలరామకృష్ణ, గాడి త్రిమూర్తులు, ఊడా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# సంస్కృతి, స్నేహభావం పెంపొందాలి

తాళ్లరేవు, నవంబర్ 16( ప్రజా వీక్షణం విలేఖరి):

కార్తీక వన సమారాధనల ద్వారా అందరిలోనూ సంస్కృతి, స్నేహభావం పెంపొందాలని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. కనుమరుగవుతున్న కుటుంబ సంబంధాలు భావి తరాల చిన్నారులకు అందించాలని అన్నారు. మండలంలో ఆదివారం జరిగిన తెలగా అభ్యుదయ సంఘం, శెట్టిబలిజ సంక్షేమ సంఘం, క్షత్రియ సంక్షేమ సంఘం వన సమారాధన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ తమ చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా చిన్నారులకు, మహిళలకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



# ఏటా రూ.1.25 లక్షలు విరాళం ఇచ్చిన సత్తిబాబురాజుకు సన్మానం...


అమలాపురం నవంబరు 16 ( ప్రజా వీక్షణం లేఖరి )

కొంకాపల్లి క్షత్రియ కళ్యాణ మండపంలో ఆదివారం క్షత్రియ కార్తీక వన సమారాధన నిర్వహించారు. ప్రతి సంవత్సరం క్షత్రియ కార్తీక వన సమారాధనకు తన వంతుగా రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు రూ. 1.25 లక్షల విరాళంగా ఇస్తున్నారు. గత పదేళ్లుగా ఇదే తరహాలో విరాళం అందిస్తున్న సత్తిబాబురాజును క్షత్రియ సేవా సమితి ప్రతినిధులు అభినందించి ఘనంగా సత్కరించారు...

# ఆత్మనర్బర్ భారత్ సంకల్ప్ అభినయ కార్యక్రమము నిర్వహించిన బిజెపి నాయకులు

ద్రాక్షారమం , నవంబర్ 16(ప్రజా వీక్షణం విలేఖరి)

రామచంద్రపురం మండలం అన్నాయిపేట గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి ఆత్మనర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ కన్వీనర్ హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, యువమోర్చా నాయకుడు తోలేటి సూర్య తదితర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ స్టిక్కర్స్ ఇంటింటా అంటించి గ్రామస్థులకు స్వదేశీ వస్తువులు వాడకంపై అవగాహన కల్పించారు. స్వదేశీ మన జీవన విధానంలో భాగంగా అలవర్చుకోవాలని గ్రామస్థులకు సూచిస్తూ,బిజెపి నాయకులు గ్రామ యువత అందరూ కలిసి స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అనాలా పాపారావు,మండల బిజెపి నాయకులు,అన్నాయిపేట గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి - పోలిశెట్టి చంద్రశేఖర్

రామచంద్రపురం, నవంబర్ 16

(ప్రజా వీక్షణం విలేఖరి)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా నియోజకవ ర్గంలో కే గంగవరం మండలం కాజు లూరు మండలం రామచం ద్రపురం పట్టణములలో జనసేన కార్యకర్తలు వీర మహిళలు జనసైనికులు పలుచోట్ల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రశేఖర్ నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీలు ఎవరైనా మరణించినట్లయితే వారి కుటుంబానికి పది రోజులకు సరిపడు బియ్యం కిరాణా కూరగాయలు వంటి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గంలో డొక్కా సీతమ్మ అసరా పథకం ద్వారా ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు 2000 కుటుంబాలకు తమ సహాయము అందించి ఎన్నో కుటుంబాలకు అసరాగా నిలిచారు. పేదల గుండెల్లో ఇప్పటికే నిలిచిపోయిన గొప్ప వ్యక్తి చంద్రశేఖర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జనసేన పార్టీకి విధేయుడు,మంచి మనసున్న వ్యక్తి,రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న మంచి వ్యక్తి,కూటమి పరంగా 100 సపోర్ట్ చేసే నాయకుడు, నియోజకవర్గ ప్రజలు పోలిశెట్టి చంద్రశేఖర్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# టౌన్ ఎస్ఐ జయలక్ష్మి వాహనదారులకు అవగాహన

నర్సాపురం నవంబర్ 16 ప్రజా వీక్షణం ప్రతినిధి

నర్సాపురం ఆదివారం స్టీమర్ రోడ్ లో పలు వాహనదారులను ఆపి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది కొంతమంది వాహనదారులను ఫైన్స్ వేయడం జరిగింది హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని హెల్మెట్ వాడటం వల్ల ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్టే కాపాడుతుందని దీన్ని వాహనదారులు అందరు కూడా తప్పక పాటించాలని ఎస్సై జయలక్ష్మి అన్నారు త్రిబుల్ రైడింగ్ వెళుతున్న యువతకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఇవి గనక మీరు పాటించకపోతే భవిష్యత్తు అంధకారం అవుతుందని యువతను టౌన్ ఎస్ఐ జయలక్ష్మి హెచ్చరించారు.



# ఉద్యమకారుల సంస్కరణ సభ.పండాత్రినాధ్

నర్సాపురం నవంబర్ 16 ప్రజా వీక్షణం ప్రతినిధి

ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం నందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవం సందర్భంగా ఈ రోజు గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ కు ఆత్మూరి రమ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ అధ్యక్షత వహించగాపండా త్రినాథ్, సుధీర్ మోహన్,ఆరేటి అమ్మాజీ వక్తలుగా పాల్గొని .. సభ నుద్దేశించి మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య పాతూరి నాగభూషణం ఎస్సార్ రంగనాథ్ వీరు ముగ్గురు త్రిమూర్తులు అని వర్ణించారు శ్రీ అయ్యంకి వారు నరసాపురం లో నే విద్యాభ్యాసం జరిగింది కుముద వల్లి పోడూరు గ్రంథాలయాన్ని వారు దర్శించారన్నారు. శ్రీ పాతూ రీ వారు పడవల మీద బుక్స్ తీసుకుని వెళ్ళి ప్రజలకు జ్ఞాన సమాచారం అందించారు అని, శ్రీ రంగనాథ్ గారు గ్రం థ పాలకుడిగా పనిచేసి గ్రంథాలయ వర్గీకరణ ప్రవేశపెట్టారని తెలియజేశారు. తదనంతరం క్విజ్ పోటీ జరిగింది. సుధీర్ మోహన్ క్విజ్ మాస్టర్ గాను, జీవన్ కుమార్, ప్రవీణ్ స్కోరర్ గానువ్యవహరించారు. ఈ క్విజ్ పోటీలో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీనివాస్,సాయి,సూర్యం బాబు, భట్టిప్రోలు సత్యనారాయణ, నాగరాజు గ్రంథాలయ పాఠకుల తదితరులు పాల్గొన్నారు. అందరికీ స్నాక్స్ పంచడం జరిగింది రేపు రచయితల సదస్సు,కవిసమేళనం, పాటల పోటీలు నిర్వహించబడునని అందరూ పాల్గొనవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి కోరినారు.




# శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి విరాళం

ఐ.పోలవరం, నవంబర్ 16, ( ప్రజా వీక్షణం)

నిత్యకల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్ కి ఆదివారం భక్తుడు విరాళం అందించారు. కామవరపు కోట కి చెందిన టి. రామ నాగ సాయి కుమార్ దంపతులు రు 10 వేలు (పదివేలు) శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి అందజేశారు. ఈసందర్భంగా దాత కు అర్చకులు ప్రత్యేక దర్శనం అందించారు. శేష వస్త్రం, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించి సత్కరించారు. దాతను చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమీషనర్ మరియుకార్యనిర్వహణాధికారి వి సత్యనారాయణ అభినందించారు. నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ వందల మంది భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూఉంటారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారిక వెబ్సైట్ ద్వారా స్వామి వారి ఆలయాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# చంద్రబాబు, లోకేశ్ లకు కంగ్రాట్స్ చెప్పిన మాజీ జేడీ లక్ష్మీనారాయణ

ఏపీ ప్రభుత్వానికి సీబీఐ మాజీ జేడీ కీలక సూచనలు

విశాఖ సదస్సుపై ప్రశంసలు, ఒప్పందాల అమలుపై సలహాలు

ఒప్పందాలు కార్యరూపం దాల్చాలంటే ఇవే ముఖ్యం

ప్రభుత్వానికి మూడు కీలక సూత్రాలు చెప్పిన లక్ష్మీనారాయణ

(ప్రజా వీక్షణం విలేఖరి) :

విశాఖలో సీఐఐ పెట్టుబడుల సదస్సు విజయవంతం కావడంపై ప్రభుత్వానికి సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, సుచిత్రా ఎల్లాను ట్యాగ్ చేస్తూ ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఒప్పందాలు చేసుకోవడం ఒక ఎత్తయితే, వాటిని క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా చూడటమే తర్వాతి కీలకమైన అడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు.ఒప్పందాలు నిజమైన ఉద్యోగాలు, అభివృద్ధిగా మారాలంటే ప్రభుత్వం మూడు అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని లక్ష్మీనారాయణ సూచించారు. ఆయన సూచించిన కీలక అంశాలు నిజంగా సమర్థవంతంగా పనిచేసే సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.లి భూ వివాదాలకు సంబంధించిన కేసులను వేగంగా పరిష్కరించాలి. పర్యావరణ అనుమతులను సకాలంలో, వేగంగా మంజూరు చేయాలి.ఈ మూడు అంశాలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ముందుకు సాగితేనే కుదుర్చుకున్న ఒప్పందాలు పరిశ్రమలుగా మారి, రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని వీవీ లక్ష్మీనారాయణ తన పోస్టులో పేర్కొన్నారు.




# కాసేపట్లో పెళ్లి.... వధువును హత్య చేసిన వరుడు!

పెళ్లికి గంట ముందు వధువును హత్య చేసిన వరుడు

గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో జరిగిన దారుణ ఘటన

పెళ్లి చీర, డబ్బు విషయమై చెలరేగిన వివాదం


ఇనుప రాడ్‌తో దాడి చేసి, తలను గోడకు కొట్టి హత్య


ఏడాదిగా సహజీవనం చేస్తున్న ప్రేమ జంట

హత్య తర్వాత పరారైన నిందితుడి కోసం పోలీసుల గాలింపు

(ప్రజా వీక్షణం విలేఖరి) :

గుజరాత్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. మరో గంటలో వివాహం జరగాల్సి ఉండగా, కాబోయే భార్యను ఓ యువకుడు అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. పెళ్లి చీర, డబ్బు విషయమై చెలరేగిన చిన్నపాటి గొడవ ఈ ఘోరానికి దారితీసింది. భావ్‌నగర్‌లో జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.పోలీసుల కథనం ప్రకారం.. భావ్‌నగర్‌కు చెందిన సాజన్ బరయ్య (25), సోని రాథోడ్ (23) గత ఏడాదిగా సహజీవనం చేస్తున్నారు. శనివారం రాత్రి 10 గంటలకు వీరి వివాహం జరగాల్సి ఉంది. బంధువులు, అతిథులు కూడా చేరుకున్నారు. అయితే, పెళ్లికి గంట ముందు రాత్రి 9 గంటల సమయంలో ఇద్దరి మధ్య పెళ్లి చీర, ఖర్చుల గురించి తీవ్ర వాగ్వాదం జరిగింది.ఈ గొడవ తీవ్రరూపం దాల్చడంతో ఆగ్రహంతో ఊగిపోయిన సాజన్, ఇంట్లోని ఇనుప రాడ్‌తో సోనిపై దాడి చేశాడు. ఆమె చేతులు, కాళ్లపై కొట్టి, అనంతరం తలను గోడకు బలంగా బాదాడు. తీవ్ర రక్తస్రావంతో సోని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అనంతరం నిందితుడు సాజన్ అక్కడి నుంచి పరారయ్యాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితుడిపై హత్య కేసు నమోదు చేసి, అతడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ పటేల్ తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో ఇరు కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చింది.





# రామోజీరావు ఒక మహనీయుడు: చంద్రబాబు

రామోజీరావు జయంతి సందర్భంగా నివాళులర్పించిన చంద్రబాబు

నిష్పక్షపాత జర్నలిజానికి కొత్త ప్రమాణాలు నెలకొల్పారని ప్రశంస

'ఈనాడు'తో సమాజంపై అపూర్వ ప్రభావం చూపారని కొనియాడిన సీఎం

(ప్రజా వీక్షణం విలేఖరి) :

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, స్వర్గీయ రామోజీరావు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు సేవలను స్మరించుకుంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. నిష్పక్షపాత జర్నలిజానికి రామోజీరావు నూతన ప్రమాణాలను నెలకొల్పారని చంద్రబాబు కొనియాడారు. 'ఈనాడు' సంస్థల ద్వారా సమాజంపై చెరగని ముద్ర వేసిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. కేవలం జర్నలిజంలోనే కాకుండా, వ్యాపార రంగంలోనూ ప్రజాహితం, విలువలు, నైతికతను పాటించిన అరుదైన దార్శనికుడు రామోజీరావు అని చంద్రబాబు అభివర్ణించారు. రామోజీరావు చూపిన మార్గాన్ని శాశ్వత స్ఫూర్తిగా మలచుకుందామని పిలుపునిచ్చారు.

# ఫ్లిప్‌కార్ట్ లో ఫిట్‌నెస్ కార్నివాల్...

## స్మార్ట్‌వాచ్‌లపై బంపర్ ఆఫర్లు... నేడే ఆఖరి రోజు!

ఫ్లిప్‌కార్ట్‌లో కొనసాగుతున్న ఫిట్‌నెస్ కార్నివల్ సేల్ ఆఫర్లకు ఈరోజే చివరి అవకాశంయాపిల్, శాంసంగ్, గార్మిన్ వాచ్‌లపై భారీ తగ్గింపులు

ఈసీజీ, బ్లడ్ ఆక్సిజన్ వంటి ఫీచర్లతో స్మార్ట్‌వాచ్‌లు బ్యాంక్ ఆఫర్లు, నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయం

శాంసంగ్ గెలాక్సీ వాచ్ 7పై రూ.23,000 వరకు డిస్కౌంట్

(ప్రజా వీక్షణం విలేఖరి) :

టెక్నాలజీ మన జీవితంలో అంతర్భాగంగా మారిన ఈ రోజుల్లో, ఆరోగ్యంపై శ్రద్ధ కూడా అదే స్థాయిలో పెరిగింది. మన ఫిట్‌నెస్‌ను, ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేసుకునేందుకు స్మార్ట్‌వాచ్‌లు ఎంతగానో ఉపయో గపడుతున్నాయి. అలాంటి వారి కోసమే ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ 'ఫిట్‌నెస్ కార్నివాల్' పేరుతో ప్రత్యేక సేల్‌ను నిర్వహిస్తోంది. నవంబర్ 14న ప్రారంభమైన ఈ సేల్, నేటితో (నవంబర్ 16) ముగియనుంది. ఈ సేల్‌లో భాగంగా ఆపిల్, సామ్‌సంగ్, గార్మిన్ వంటి టాప్ బ్రాండ్ల స్మార్ట్‌వాచ్‌లపై కనీవినీ ఎరుగని డిస్కౌంట్లను అందిస్తోంది.ఈ ఆఫర్లకు అదనంగా ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై ప్రత్యేక తగ్గింపులు, 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ సౌకర్యం, పాత డివైజ్‌ల ఎక్స్‌చేంజ్‌పై అదనంగా రూ.300 వరకు డిస్కౌంట్ వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి, బ్లడ్ ఆక్సిజన్ మానిటరింగ్, స్లీప్ ట్రాకింగ్, జీపీఎస్ వంటి అధునాతన ఫీచర్లతో వస్తున్న ఈ స్మార్ట్‌వాచ్‌లు మీ ఫిట్‌నెస్ ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయి. ఈ సేల్‌లో అందుబాటులో ఉన్న కొన్ని టాప్ మోడల్స్ ఇవే:ఆపిల్ వాచ్ సిరీస్ 10ప్రీమియం స్మార్ట్‌వాచ్ సెగ్మెంట్‌లో ఆపిల్ వాచ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. దీని అసలు ధర రూ.49,900 కాగా, ఫ్లిప్‌కార్ట్ కార్నివాల్‌లో కేవలం రూ.32,999కే లభిస్తోంది. ఇందులో అత్యాధునిక సెన్సార్లు ఉన్నాయి. ఇవి మీ రోజువారీ యాక్టివిటీని, వాటర్ స్పోర్ట్స్ వంటి కఠినమైన వ్యాయామాలను కూడా కచ్చితత్వంతో ట్రాక్ చేస్తాయి. బ్లడ్ ఆక్సిజన్ మానిటరింగ్ వంటి కీలకమైన ఆరోగ్య ఫీచర్లు దీని సొంతం. ఆల్వే-ఆన్ రెటి నా డిస్‌ప్లేతో వచ్చే ఈ వాచ్, ఒక పర్ఫెక్ట్ ఫిట్‌నెస్ కంపా నియన్‌గా నిలుస్తుంది. సామ్ సంగ్ గెలాక్సీ వాచ్ 7సామ్ సంగ్ నుంచి వచ్చిన ఈ పవర్‌ఫుల్ వాచ్ అసలు ధర రూ.39,999 కాగా, సేల్‌లో రూ.16,999కే అందుబాటులో ఉంది. ఆధారిత పర్సనలైజ్డ్ హెల్త్ ఇన్‌సైట్స్, స్లీప్, స్ట్రెస్, హార్ట్ రేట్ ట్రాకింగ్ వంటి ఫీచర్లతో వస్తుంది. కనెక్టివిటీతో ఫోన్‌తో సంబంధం లేకుండానే కాల్స్ చేసుకోవచ్చు. దీని బలమైన డిజైన్ ఫిట్‌నెస్, లైఫ్‌స్టైల్ యూజర్లను ఆకట్టుకుంటుంది.బోట్ క్రోమ్ ఈఅన్‌బడ్జెట్ ధరలో ప్రీమియం ఫీచర్లు కోరుకునే వారికి ఇది సరైన ఎంపిక. రూ.10,999 విలువైన ఈ వాచ్, ఆఫర్‌లో కేవలం రూ.3,699కే లభిస్తోంది. 1.43-అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే, అధునాతన 1 ప్రాసెసర్, కచ్చితమైన హెల్త్ మానిటరింగ్ ఫీచర్లతో వస్తుంది. దీని స్లీక్ హై-గ్లాస్ ఫినిష్ చూడటానికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది.పిల్ ఆపిల్ ఎకోసిస్టమ్‌లో తక్కువ ధరలో మంచి వాచ్ కోరుకునేవారికి ఇది బెస్ట్ ఆప్షన్. దీని అసలు ధర రూ.24,900 కాగా, కార్నివాల్‌లో రూ.20,999కే లభిస్తోంది. పవర్డ్ ట్రాకింగ్, బ్లూటూత్ కాలింగ్, బ్రైట్ అమోలెడ్ డిస్‌ప్లే వంటి ఫీచర్లతో స్టైల్, ఫంక్షనాలిటీని బ్యాలెన్స్ చేస్తుంది.సామ్‌సంగ్ ఫిట్ 3రోజువారీ వినియోగానికి, సింపుల్ ట్రాకింగ్ కోసం చూసే వారికి ఇది సరైనది. రూ.9,999 విలువైన ఈ డివైజ్, ఆఫర్‌లో రూ.2,999కే లభిస్తోంది. ఒక్కసారి చార్జ్ చేస్తే 13 రోజుల బ్యాటరీ లైఫ్ అందిస్తుంది. హార్ట్ రేట్, స్లీప్ ట్రాకింగ్, %ఖ్రా%68 వాటర్ రెసిస్టెన్స్‌తో వస్తుంది.సీఎంఎఫ్ వాచ్ ప్రో 2తక్కువ ధరలో అధునాతన ఫీచర్లను అందిస్తున్న ఈ వాచ్ ధర రూ.5,499 కాగా, సేల్‌లో రూ.4,499కే అందుబాటులో ఉంది. ఆటో-బ్రైట్‌నెస్‌తో కూడిన వైబ్రెంట్ అమోలెడ్ డిస్‌ప్లే, జెస్చర్ కంట్రోల్, బిల్ట్-ఇన్ జీపీఎస్ వంటి ఫీచర్లు దీని ప్రత్యేకత.గూగుల్ పిక్సెల్ వాచ్ 3ప్రీమియం ఆండ్రాయిడ్ అనుభవాన్ని అందించే ఈ వాచ్ అసలు ధర రూ.39,900 కాగా, ఆఫర్‌లో రూ.22,990కే దొరుకుతోంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్‌తో కూడిన అమోలెడ్ డిస్‌ప్లే, గూగుల్ యాప్స్ ఇంటిగ్రేషన్, మోషన్ సెన్సింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి.గార్మిన్ స్మార్ట్‌వాచ్‌లుప్రొఫెషనల్ అథ్లెట్లు, ఫిట్‌నెస్ ఔత్సాహికుల కోసం గార్మిన్ వాచ్‌లు పెట్టింది పేరు. రూ.26,990 విలువైన ఈ వాచ్‌లు సేల్‌లో రూ.24,990కే లభిస్తున్నాయి. బిల్ట్-ఇన్ జీపీఎస్, 11 రోజుల బ్యాటరీ లైఫ్, గార్మిన్ కోచ్ వంటి ప్రత్యేక ఫీచర్లు దీని సొంతం.%ఔనూ్రా 4.0%సాధారణ స్మార్ట్‌వాచ్‌ల కంటే భిన్నంగా, పూర్తిస్థాయి హెల్త్ అనలిటిక్స్ అందించే డివైజ్ ఇది. దీని అసలు ధర రూ.29,900 కాగా, ఆఫర్‌లో రూ.17,999కే లభిస్తోంది. ఇది స్ట్రెయిన్, రికవరీ, స్లీప్ ప్యాటర్న్‌ను నిరంతరం ట్రాక్ చేస్తూ లోతైన విశ్లేషణ అందిస్తుంది.ఫిట్‌నెస్‌ను తమ జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలనుకునే వారికి ఈ కార్నివల్ ఒక సువర్ణావకాశం. ఆసక్తి ఉన్నవారు వెంటనే ఫ్లిప్‌కార్ట్ యాప్ లేదా వెబ్‌సైట్‌ను సందర్శించి తమకు నచ్చిన మోడల్‌ను ఆర్డర్ చేసుకోవచ్చు.

# భాషా శాస్త్రవేత ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి సాహిత్య సేవ

ప్రకాశం నుంచి ఫిలడెల్ఫియా వరకు ప్రస్థానం ఇరవయ్యవ శతాబ్దపు భాషాశాస్త్ర కోవిదులలో ఎన్నదగ్గ వ్యక్తి.భాషా శాస్త్రాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి, అధ్యాపనం చేయగల సత్తా నిరూపించుకున్న పండితుడు భద్రిరాజు కృష్ణమూర్తి.ద్రావిడ భాషాశాస్త్రవిజ్ఞానిగా ఈయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు.గత శతాబ్దంలో ఆధునిక శాస్త్ర పద్ధతులలో ద్రావిడభాషా పరిశోధనను జరిపి ద్రావిడభాషాధ్యయన రంగానికి శాస్త్రీయతను కూర్చి స్థిరమైన పునాది ఏర్పరచిన వారిలో ముఖ్యులు.ఈయన 2003లో రచించిన ద్రవిడియన్ లాంగ్వేజెస్ పుస్తకం గత రెండు శతాబ్దాల్లో ద్రావిడ భాషాధ్యనంలో సాధించిన అభివృద్ధిని సాధికారకంగా చర్చించి నేటి తరం ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుల పాలిటి ప్రమాణ గ్రంథంగా నిలిచిందని చెప్పవచ్చు. ద్రావిడ భాషా తత్వాన్ని గురించి,తెలుగు ధాతువుల ప్రాతిపదిక స్వరూప స్వభావాల గురించి,తెలుగు భాష నవీకరణ గురించి ఎన్నెన్నో పరిశోధనా గ్రంధాలు, వ్యాసాలు రచించాడు.నేటి భారతీయ భాషాశాస్త్రవేత్తల్లో,మౌలిక భాషా పరిశోధకుల్లో,ఆధునిక నిఘంటు నిర్మాతల్లో అగ్రగణ్యులయి ప్రపంచప్రఖ్యాతి పొందిన ఒకే ఒక్కరు భద్రిరాజు కృష్ణమూర్తిగారు.గిడుగు గురజాడల వారసులుగా వ్యావహారిక భాషోద్యమ లక్ష్యాన్ని,సర్వోన్నత విద్యాస్థాయివరకు విస్తరింపజేసి కృతకృత్యులయి తెలుగు భాష సమగ్రాభివృద్ధికి బహు విధాలుగా కృషి చేసారు. తెలుగు మధ్య ద్రావిడ కుటుంబ భాష అని నిరూపించిన భద్రిరాజు.భాషాశాస్త్ర పరిశోధనల్లో మకుటం లేని మహారాజు.తెలుగులో వృత్తి మాండలికాలే తప్ప కుల మాండలికాలు లేవని రుజువుచేసిన ఘనతా ఆయనదే.వ్యవసాయ,చేనేత వృత్తి మాండలిక పదకోశాలూ భద్రిరాజు సంపాదకత్వంలోనే రూపుదిద్దుకున్నాయి.

### బాల్యం ఉద్యోగం

కృష్ణమూర్తిగారు 1928 జూన్ 19వ తేదీన ఒంగోలులో జన్మించారు.తల్లి భారతమ్మ,తండ్రి సుబ్రహ్మణ్యం,భార్య శ్యామల. భద్రిరాజు గారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, తెలుగులో బి.ఏ.(ఆనర్స్) తో పట్టభద్రులై అక్కడే అధ్యాపకులుగా నియుక్తులయ్యారు.ఆ తరువాత అమెరికా వెళ్ళి యూనివర్సిటి ఆఫ్ పెన్సిల్వేనియాలో భాషాశాస్త్రంలో స్నాతకోత్తర స్థాయి పట్టా పొంది (1955), తెలుగు క్రియా ప్రాతిపదికల మీద పరిశోధన చేసి పిహెచ్.డి. డిగ్రీ అందుకున్నారు (1957). తిరిగి వచ్చిన తరువాత శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రీడర్‌గా పని చేసిన మీదట ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్ర స్థాపకాచార్యులుగా ప్రవేశించారు (1962).ఆనాడే వారు దానికి గట్టి పునాది వేసి ఉన్నత భాషా శాస్త్ర అధ్యయన కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఫేకల్టి ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా (1973-76), యూనివెర్సిటీ సిండికేట్ సభ్యులుగా (1971-75), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ దక్షిణప్రాంతీయ కేంద్ర గౌరవ సంచాలకులుగా (1978-1982) వారు వివిధ పదవులను సమర్థంగా నిర్వహించారు.హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలరుగా ఏడేళ్ళు పని చేసి (1986-93) దాని సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారు.అటు మీదట అదే విశ్వవిద్యాలయంలో ఆరేళ్ళ పాటు గౌరవాచార్యులుగా ఉన్నారు.

### ఇతర దేశాలు ఆహ్వానాలు

అనేక విదేశీయ విద్యాలయాలు,అమెరికా, జపాన్,జర్మనీ,రష్యా వంటి దేశాల్లోని సంస్థలూ భద్రిరాజు వారిని ఆచార్య పదవితో ఆహ్వానించాయి.వాటిలో స్టాన్‌ఫర్డ్‌లోని సెంటర్ ఫర్ ఆడ్వాన్స్ స్టడీ ఇన్ ద బిహేవియరల్ సైన్సెస్, ప్రిన్స్టన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్ స్టడీ, జర్మనీలోని (లీప్‌జిగ్) మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఇన్ ఇవల్యూషనరీ ఆంత్రొపాలజీ ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి. వీటికి తోడు కృష్ణమూర్తిగారి విశిష్టతను సూచించే విధంగా అనేక పదవీ గౌరవాలు వారికి దక్కాయి.లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ ఇండియాకు,ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్‌కు అధ్యక్ష పదవులు,లింగ్విస్టిక్ సొసైటీ అఫ్ అమెరికా వరిష్ఠ గౌరవ సభ్యత్వం,డిల్లీలోని సాహిత్య అకాడమి కార్యనిర్వాహక వర్గ సభ్యత్వం, తరువాత సదస్యత (ఫెల్లోషిప్) మాత్రమే కాక యునైటెడ్ కింగ్‌డంలోని రాయల్ సొసైటీ అఫ్ ఎడింబర్ వరిష్ఠ విశిష్ట సభ్యత్వం కూడా ఈ సందర్భంలో చెప్పుకోదగ్గది. 2004లో మొత్తం భారతీయుల్లో ఈ గౌరవాన్ని పొందినవారు భద్రిరాజు కృష్ణమూర్తిగారొక్కరే.సాధారణంగా అమెరికాలో పీహెచ్‌డీకి నాలుగేళ్లు పడుతుంది. కృష్ణమూర్తి మాత్రం రెండేళ్లలోనే పరిశోధన పూర్తిచేశారు. 1957లో డాక్టరేటు పట్టా అందుకున్నారు.ఈ సిద్ధాంత పత్రంలోనే తెలుగు మధ్య ద్రావిడ భాష అని శాస్త్రీయంగా రుజువు చేశారు.

### గౌరవాలు

కొత్త డిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రిసర్చ్‌లో తెలుగు అకాడమి (హైదరాబాదు),సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారన్ లాంగ్వేజస్ (హైదరాబాదు) వంటి సంస్థల పాలక మండళ్ళలో అమెరికన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇండియన్ స్టడీస్ (కొత్త డిల్లీ) తాలూకు ఇండియన్ అడ్వైజరీ కమిటీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (హైదరాబాదు) భారత ప్రభుత్వపు ప్రణాళికా సంఘంలోని వర్కింగ్ గ్రూప్ అఫ్ లాంగ్వేజస్ లోను వీరు సభ్యులు.తెలుగు ధ్వనుల ఉచ్చారణ గురించి ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌లో వీరు చేసిన కృషి విశిష్టమయినది.భారత కేంద్ర సాహిత్య అకాడెమీ నిర్వాహక సభ్యుడుగా కూడా కొంతకాలం పనిచేసాడు.దేశవిదేశాల్లోని అనేక ఉన్నత విద్వత్ సంస్థల నుండి ఇంత గుర్తింపూ ఇన్ని గౌరవాలూ పొందిన వారు కోట్ల మందికి ఒక్కరుండటం అరుదు! అంతటి మాన్యత నందిన కృష్ణమూర్తిగారి మహత్తర కృషి వారు రచించిన వివిధ గ్రంథాల్లో పరిశోధనా వ్యాసాల్లో ప్రస్ఫుటమవుతుంది.

### ఆరు దశాబ్దాల కృషి

భద్రిరాజు కృష్ణమూర్తిగారు దాదాపు ఆరు దశాబ్దాల నుంచి నిర్విరామంగా చేస్తూ వచ్చిన అసదృశమయిన కృషిలో వారి ఘనతను నిరూపించే విశిష్టతలు అనేకం దీపిస్తాయి. భారతదేశం మొత్తం మీద తొలిసారిగా విదేశాల్లో భాషాశాస్త్రాధ్యనం చేసి పరిశోధన కావించారు భద్రిరాజు కృష్ణమూర్తి. భాషాశాస్త్ర సిద్ధాంతాల అనువర్తనం గాని,వివిధ కోణాల్లో భాషాధ్యయనం గాని, భారతీయ భాషల్లో మరో భాషలోనూ జరగనంత కృషి తెలుగు జరగడానికి ప్రధాన కారకులు వీరే.దక్షిణాసియా భాషల్లో ఆధునిక భాషా శాస్త్ర పద్ధతిలో వృత్తిపదకోశాల నిర్మాణం తొలిసారిగా తెలుగులోనే జరగడానికి కారకులు వీరు.తెలుగులోని ఆధునిక భాషా మండలాలను వర్గమాండలికాల స్వరూపాన్ని తొలిసారి శాస్త్రీయంగా నిరూపించినవారూ ప్రమాణ భాషా లక్షణాలనూ ప్రయోజనాలనూ నిర్దిష్టంగా నిర్వచించి స్పష్టపరిచిన వారు కృష్ణమూర్తిగారు.అన్ని స్థాయిల పాఠ్య పుస్తకాల్లోను వాడుక భాషను ప్రవేశపెట్టడానికి జరిగిన ప్రయత్నంలో సఫలత సాధించి సత్ఫలితాలు చూపించారు. విదేశీయులకు వివిధ భాషీయులకు ఇంగ్లీష్ ద్వారా తెలుగు బోధించడానికి సాధన సామగ్రిని తయారు చేశారు. తెలుగు,ఇంగ్లీష్ నిఘంటు నిర్మాణానికి పూనుకున్నారు. తెలుగు అకాడమి చేపట్టిన సామాజిక భాషా పరిశీలన పథకానికి స్వరూప స్వభావాలను,విధివిధానాలు నిర్ణయించారు.ఆధునికమైన తెలుగు భాషకు ఇంగ్లీషులో (గ్విన్ గారితో కలిసి) వ్యాకరణ గ్రంథం రచించారు.

భాషాయోజనావశ్యకతను, భాషాభివృద్ధి వ్యూహాలను విపులంగా చర్చించారు. తెలుగులోనూ ఇతర భారతీయ భాషల్లోను ప్రతికా భాషలో కనిపించే నూతన పద కల్పన విధానాలను పరిశీలించడానికి వీరు దేశంలో ప్రప్రథమంగా ఒక జాతీయ సదస్సు నిర్వహించి దాని ఫలితాలను పుస్తకరూపంలో ప్రచురించారు.దీని ప్రేరణవల్ల పత్రికాభాష ఒక ప్రత్యేక పరిశోధన రంగంగా దేశంలో విస్తరించింది.చదువురాని వయోజనులకు తెలుగు నేర్పడానికి తగిన పుస్తకాలను శాస్త్రీయంగా తయారు చేశారు.

### మాండలికాల సేకరణ

అమెరికా నుంచి వచ్చాక, భాషాశాస్త్రంలో భద్రిరాజు పాండిత్యానికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యత్వం లభించింది. సమకాలీన భాష మీద పరిశోధనలు చేయించటం, వాటి ఆధారంగా సమగ్ర తెలుగు కోశాన్ని నిర్మించటం లక్ష్యంగా వృత్తి పదకోశాల నిర్మాణానికి ఒక ప్రణాళిక తయారు చేయమని అకాడమీ ఆయనకు సూచించింది. దాంతో తెలుగునాట వాడుకలో ఉన్న వ్యవసాయ వృత్తి పదకోశం రూపకల్పనకు పూనుకున్నారు.ఈ కృషిలో చేకూరి రామారావు,లింగుట్ల కోనేటప్ప,తూమాటి దొణప్పల సహకారం తీసుకున్నారు. నాలుగేళ్లలో వ్యవసాయ వృత్తిపదకోశం పూర్తయింది. 600 పుటల ఈ గ్రంథం ఓ అపూర్వమైన ప్రయత్నమని అప్పట్లో ప్రశంసలు వచ్చాయి. అకాడమీ సభ్యుడుగా ఉన్నప్పుడే,అబ్బూరి రామకృష్ణారావు,దివాకర్ల వేంకటావధానితో కలిసి తిక్కన పదప్రయోగ కోశ రూపకల్పనలో పాలుపంచుకున్నారు కృష్ణమూర్తి.ఈ ప్రయత్నంలోనే తెలుగులో కుల మాండలికాలు లేవు, వృత్తి మాండలికాలు ఉన్నాయని నిరూపించారు. ఇదే సమయంలో కొండదొరల భాష మీద పరిశోధన చేసి, "కొండ ఆర్ కుబి ఎ ద్రవిడియన్ లాంగ్వేజ్" ను ప్రచురించారు.

### రచనలు...

భద్రిరాజు వారు తెలుగులోను, ఇంగ్లిషులోను ప్రచురించినవి 25 గ్రంథాలూ నూటికి పైగా పరిశోధన వ్యాసాలు ఉన్నాయి.కృష్ణమూర్తిగారు తెలుగులో ప్రచురించిన పలు గ్రంథాల్లో సంపాదకత్వం వహించారు.వివిధ పత్రికలకు ఆంగ్లం,తెలుగు భాషల్లో వ్యాసాలు కూడా రాశారు.

26 ద్రావిడ భాషల విజ్ఞాన సర్వస్వం.ఇక "భాష, సమాజం,సంస్కృతి" ఏమో భాషపట్ల కనీస అవగాహన ఉన్నవాళ్లకైనా భాషాశాస్త్రం గురించి అర్థమయ్యేలా రాసిన పుస్తకం.

### భాషాశాస్త్రానికి చిరునామా

పద్యంతో సాహితీ ప్రస్థానం ప్రారంభించిన భద్రిరాజు కృష్ణమూర్తి పేరు భాషాశాస్త్రానికి చిరునామాగా నిలిచిపోయింది.అమెరికా, ఇంగ్లాండు,రష్యా,ఆస్ట్రేలియా, జపాన్ దేశాల్లో వివిధ భాషాశాస్త్ర సదస్సుల్లో పాల్గొన్న ఆయన తెలుగుభాషను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. "కంటికి కనురెప్ప ఎలాగో మనిషికి భాష అలాంటిది.మనో నేత్రానికి బయటి ప్రపంచాన్ని చూపించేదీ,బయటిప్రపంచానికి మనో నేత్రాన్ని దర్శింపజేసేదీ భాషే" అని మనిషి జీవితంలో భాష పాత్రను ఘంటాపథంగా చాటిన భద్రిరాజు కృష్ణమూర్తి జీవితం ఆదర్శప్రాయం.

### శిష్యవర్గం పరంపర

భద్రిరాజు వద్ద ఆధునిక భాషాశాస్త్ర పద్ధతులలో శిక్షణ పొందిన వారిలో ప్రముఖులు కొందరు.చేకూరి రామారావుబూదరాజు రాధాకృష్ణ,పి.ఎస్.సుబ్రమణ్యంతూమాటి దొణప్ప,ఎన్.కృష్ణకుమారి,

కె.కె.రంగనాథాచార్యులు,జి.ఉమామహేశ్వరరావు మొదలైనవారు.

# మదనపల్లె కిడ్నీ రాకెట్.. ఆరుగురు నిందితులకు 14 రోజుల రిమాండ్

అన్నమయ్య జిల్లా మదనపల్లె కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారు. ఇప్పటి వరకు ఆరుగురు నిందితులు డాక్టర్ కంప ఆంజనేయులు, బాలరంగడు, మోహరాజ్, పిల్లి పద్మ, సత్య, సూరిబాబులను మదనపల్లె పోలీసులు అరెస్టు చేశారు. వారికి ఆదివారం నాడు వైద్య పరీక్షలు నిర్వహించి, న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. దీంతో వారికి 14 రోజుల రిమాండ్ విధించింది.కాగా, ఈ కిడ్నీ రాకెట్‌లో కేసులో మరో 8 మంది నిందితులు పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుల కోసం గోవా, కర్ణాటక, తెలంగాణలో తనిఖీలు చేపట్టారు.ఈ ముఠా గుట్టు ఎలా బయట కొచ్చిందంటే.. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లె డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్ కూడా ఈ కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీ మార్పిడికి డాక్టర్ శాశ్వతి ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ డయాలసిస్ సెంటర్‌కు వచ్చే ధనవంతులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరతీశారు. ఈ క్రమంలోనే విశాఖ పట్నానికి చెందిన సూరిబాబు భార్య యమునను కిడ్నీ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేశ్ కలిశారు. కిడ్నీ ఇస్తే రూ.8 లక్షలు ఇస్తామని ఒప్పందం చేసుకున్నారు. మదనపల్లెలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీ సేకరించి, గోవాలో ఉన్న వ్యక్తికి పంపించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కిడ్నీ మార్పిడి కోసం ఈ నెల 9న ఆపరేషన్ చేస్తుండగా.. మూర్చ రావడంతో యమున మృతిచెందింది. యమున మృతిచెందిన విషయాన్ని గుట్టు చప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచిపెట్టడానికి ప్రయత్నించారు. యమున మృతదేహాన్ని తిరుపతి



మీదుగా వైజాగ్‌కు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు కూడా చేశారు. అయితే యమున భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో తిరుపతి నుంచే 112కి ఫిర్యాదు చేశారు. తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లె టూ టౌన్ పోలీసులు గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేశారు. అక్కడే ఉన్న మదనపల్లె డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ మేనేజర్ వెంకటేశ్ నాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు వైజాగ్‌కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య, పద్మ, వెంకటేశ్వర్లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.


## చంద్రబాబు, లోకేశ్ గొప్పల కోసం వందల కోట్లు ఖర్చు చేశారు.. సీఐఐ సదస్సుపై గుడివాడ అమర్‌నాథ్ ధ్వజం

విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌తో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని ఏపీ సీఎం చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడంపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శలు గుప్పించారు. గతంలో 2014-19 మధ్యలో ఇలాగే మూడుసార్లు సీఐఐ సదస్సులు నిర్వహించి.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని చంద్రబాబు నమ్మించారని గుర్తుచేశారు. కానీ అందులో రూ.35వేల కోట్లు మాత్రమే రూపాంతరం చెందాయని అన్నారు. అలా లక్షల ఉద్యోగాలు వస్తాయని యువతను నమ్మించి, లేనిపోని ఆశలు పెట్టి మోసం చేశారని విమర్శించారు.వైసీసీ ప్రభుత్వంలో కూడా ఈ సదస్సులు నిర్వహించామని గుడివాడ అమర్‌నాథ్ గుర్తుచేశారు. పారదర్శకంగా ఎంవోయూలు కుదుర్చుకోవాలని తమ అధినేత వైఎస్ జగన్ చెప్పేవారని తెలిపారు. ఈ సీఐఐ సదస్సులో కొత్తగా ఏం తీసుకొచ్చారో కూటమి నేతలు క్లారిటీ ఇవ్వలేకపోయారని అన్నారు. గత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలకే.. ఏపీ సీఎం చంద్రబాబు మళ్లీ ఒప్పందాలు కుదర్చుకున్నారని తెలిపారు. పాత సినిమాకు చంద్రబాబు కొత్త పేరు పెట్టారని విమర్శించారు.లులు చైర్మన్ చంద్రబాబు ఆస్థాన విద్వాంసుడు అని గుడివాడ అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు. ఏ సదస్సు జరిగినా లులు అధినేత కనిపిస్తారని తెలిపారు. పారిశ్రామిక వేత్తలను బెదిరించి అబద్ధాలు చెప్పించారని అన్నారు. చంద్రబాబు, లోకేశ్ గొప్పల కోసం వందల కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. చంద్రబాబు ఫ్రస్టేషన్ చూస్తుంటే స్టీల్ ప్లాంట్‌ను ఏదొకటి చేసేలా ఉన్నారని అన్నారు.



# ఎల్లుండే శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు విడుదల..

తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్. ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఆర్జిత సేవా టికెట్లు ఎల్లుండి ( ఈ నెల 18వ తేదీన ) విడుదల కానున్నాయి. మంగళ వారం ఉదయం 10 గంటల నుంచి ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల లక్కీడిప్ కోసం పేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చని టీటీడీ తెలిపింది. ఈ నెల 20వ తేదీన లక్కీ డిప్‌లో టికెట్లు పొందిన భక్తులు ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీవారి ఆర్జిత సేవలైన కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల కోటాను టీటీడీ విడుదల చేయనుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవా టికెట్లను అందుబాటులో ఉంచనుంది.ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల దర్శనం, వసతి గదుల కోటాను విడుదల చేయనుంది. మధ్యాహ్నం 3 గంటలకు సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారి కోటా టికెట్లను అందుబాటులో ఉంచనుంది. ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు, అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వసతి గదుల కోటాను టీటీడీ విడుదల చేయనుంది. వెబ్‌సైట్ ద్వారా



భక్తులు శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లను బుక్ చేసుకోవచ్చని టీటీడీ సూచించింది.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా లక్ష కుంకుమార్చన

తిరుపతి : నవంబర్ 16(ప్రజా వీక్షణం)

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కార్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం లక్ష కుంకుమార్చన సేవను వైభవంగా నిర్వహించారు. హిందూ సనాతన ధర్మంలో కుంకుమకు ఎనలేని ప్రాధాన్యత ఉందని, వివాహితురాలైన మహిళ నుదుట కుంకుమ ధరించడం వల్ల భర్త దీర్ఘాయుష్షు పొందుతాడని హిందూ ధర్మం చెబుతోందని అర్చకులు వెల్లడించారు.అమ్మవారి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు లాంటి భారీ ఉత్సవాలను నిర్వహించే ముందు అర్చకులు లక్ష కుంకుమార్చన నిర్వహించడం సంప్రదాయమన్నారు. ఆలయంలోని శ్రీకృష్ణ ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారికి శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ సహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ సేవలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, పాంచరాత్ర ఆగమసలహాదారు మణికంఠ భట్టర్, అర్చకులు బాబుస్వామి, అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# టీటీడీ ఏవీఎస్‌వో సతీశ్ మృతి..ట్రైన్ నుంచి బొమ్మలు తోసేస్తూ సీన్ రీకన్‌స్ట్రక్షన్!

టీటీడీ మాజీ ఏవీఎస్‌వో సతీశ్ కుమార్ అనుమానాస్పద మృతిపై మిస్టరీని చేధించేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీఐడీ విభాగం డీజీ రవిశంకర్ అయ్యనార్ అనంతపురం చేరుకుని ప్రత్యేక పోలీసు బృందాలకు దిశానిర్దేశం చేశారు. తాడిపత్రిలో సతీశ్ మృతదేహం లభ్యమైన చోట రైలు నుంచి బొమ్మలను కిందకు తోసి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసి ఫలితాలను పరిశీలించారు. నిన్న చేసిన ఈ రీకన్‌స్ట్రక్షన్‌లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో ఇవాళ మరోసారి రీకన్‌స్ట్రక్షన్ చేశారు. చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలులో మూడు రకాల బొమ్మలను పోలీసులు కిందకు పడేశారు. ఏ 1 కోచ్ డోర్ దగ్గర నుంచి కింద పడితే ఎంత ఇంపాక్ట్ ఉంటుందనే దానిపై విచారణ జరిపారు. రైలు బోగీ మెట్ల దగ్గర కూర్చొని ప్రమాదవశాత్తు కిందన పడితే ఇంపాక్ట్ ఎలా ఉంటుందని గమనించారు. మరోవైపు సతీశ్ కుమార్ ఫోన్ డేటాను విజయవాడ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి టవర్ లొకేషన్లు, సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. సతీశ్ హత్యపై అనుమానాలెన్నో..! సతీశ్‌కుమార్ రైలులోనే హత్య చేసి కిందకు తోశారా? లేక నడుస్తున్న రైలు నుంచి కిందకు తోసి, హత్య చేశారా అన్న విషయాలను పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సతీశ్‌ది హత్యగా నిర్ధారిస్తూ, పరకామణి కేసులో నిందితు



లుగా ఉన్నవారిని హత్య కేసులో నిందితులుగా చెబుతూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ క్రమంలో సతీశ్ కుమార్ హత్య కేసును వారం రోజుల్లో నిగ్గు తేల్చాలని పోలీసులు ఉన్నతాధికారుల నుంచి దర్యాప్తు చేయిస్తున్నారు. సతీశ్ సెల్‌ఫోన్‌ను అమరావతిలోని స్టేట్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించి, డేటా వెలికి తీయిస్తున్నారు. అలాగే సతీశ్ సీటు నంబర్ 29 కాగా, 11 వ నంబర్‌కు ఆయన బ్యాగ్ ఎలా వచ్చిందనే అంశంపై కూడా పోలీసులు విచారణ జరిపిస్తున్నారు.

## పశువుల ఆస్పత్రిని ప్రారంభించిన నందమూరి బాలకృష్ణ



హిందూపురం ప్రాంతంలో కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతీయువకులను ఆదుకుంటానని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. నియోజకవర్గంలోని మలుగురు గ్రామంలో రూ.26.5లక్షలతో నిర్మించిన పశువుల ఆస్పత్రిని బాలకృష్ణ ప్రారంభించారు. దీనితో పాటు హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ.. హిందూపురం అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తనను మూడుసార్లు గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. హిందూరం నియోజకవర్గానికి కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతీయువకులను ఆదుకుంటానని చెప్పారు. ఏపీ మంత్రులంతా హిందూపురం అభివృద్ధిపైనే దృష్టి పెట్టారని తెలపారు.ఇదిలా ఉంటే.. నందమూరి బాలకృష్ణ హీరోగా వస్తున్న అఖండ 2 సినిమా నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వచ్చింది. అఖండ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాను 2డీ వెర్షన్‌తో పాటు 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలి : సీజే బీఆర్ గవాయ్

అమరావతి :నవంబర్ 16(ప్రజా వీక్షణం)

భారత రాజ్యాంగం రృడి 75 ఏళ్లు విజయవంతంగా పూర్తయ్యాయని,ఈ కాలంలో అనేక సవరణలు, రిజర్వేషన్లను రాజ్యాంగం అవకాశం కల్పించిందిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లోనూ చట్టం చేశారని, ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలనేది తన అభిప్రాయమని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన పాల్గొని ' ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగించారు జస్టిస్ గవాయ్ మాట్లాడారు. రాజ్యాంగం గొప్పదనం గురించి మాట్లాడే అవకాశం తనకు రావడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.మహిళలపై అసమానత రూపుమాపేందుకు జ్యోతి రావ్ పులే ఎంతో కృషి చేశారని, పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు సమానత్వం ఉండాలనేది సుప్రీంకోర్టు విధానం. న్యాయ రంగంలో మహిళలు రాణిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని మనకిచ్చారని అన్నారు. ఓ ఛాయ్ వాలా మోదీ దేశానికి ప్రధాని కాగలిగారని తెలిపారు.రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో నిపుణులను అందించే సత్తా భారత్‌కు వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రపం చంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని వెల్లడించారు. వ్యవస్థలోని లోపాను సరిదిద్ది న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయవ మూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు,



అడ్వొకేట్ జనరల్ దమ్మా లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# 57వ సారి ఢిల్లీకి సీఎం రేవంత్

హైదరాబాద్, నవంబర్ 16(ప్రజా వీక్షణం):

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 57వ సారి ఢిల్లీకి వెళ్లారు. శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి వెళ్లిన ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి మీడియాకు ఫొటో విడుదల చేశారు. అధిష్ఠానం వద్ద ఆశీస్సులు తీసుకునేందుకు జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచిన నవీన్‌యాదవ్‌ను ఢిల్లీకి తీసుకెళ్లినట్టు తెలిసింది. స్థానిక ఎన్నికల నిర్వహణపై పార్టీ నేతలతో సీఎం బృందం చర్చించినట్లు సమాచారం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు ఊపుతోనే స్థానిక సంస్థలకు వెళ్తామని, ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి నిధులు రావడం లేదని పార్టీ నాయకత్వానికి చెప్పినట్టు తెలిసింది. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు అనుమతివ్వాలని ముఖ్యమంత్రి బృందం పార్టీ నాయకత్వాన్ని కోరినట్టు సమాచారం. రాహుల్ గాంధీతో పాటు కేసీ వేణుగోపాల్‌ను కూడా రేవంత్‌రెడ్డి బృందం కలిసింది. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు.



# కేసీఆర్‌కు దూదిపూల అభిషేకం

పథకాలు అమలు చేయక, పంటను కొనక గోసపుచ్చుకుంటున్న కాంగ్రెస్ సర్కారు తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తమను కంటికి రెప్పలా చూసుకున్న కేసీఆర్ పాలనే మళ్లీ రావాలని కోరుకుంటున్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ముక్రా(కే)లో కేసీఆర్ చిత్రపటానికి పత్తి రైతులు ఇలా దూదిపూలతో అభిషేకం చేశారు.



# ప్రభుత్వాల తీరుపై పత్తి రైతు రణం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ శనివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద పత్తి రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు రైతులు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది.



# నేడు జాతీయ పత్రికా దినోత్సవం

హైదరాబాద్, నవంబర్ 16(ప్రజా వీక్షణం):

పౌరసంబంధాలశాఖ, తెలంగాణ మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ నాంపల్లి తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో నేషనల్ ప్రెస్‌డే నిర్వహించనున్నారు. ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా పని చేయడం ప్రారంభించిన రోజును నేషనల్ ప్రెస్ డేగా జరుపు కుంటారు. 1956లో ఏర్పాటు చేసిన ఈ సంస్థ.. దేశంలో పత్రికా స్వాతంత్ర్యాన్ని, జర్నలిజంలో వృత్తిపరమైన నైతికతను కాపాడేందుకు కృషి చేస్తున్నది. సమాచార, పౌరసం బంధాలశాఖ ఉన్నతాధికారులు, ప్రముఖ సంపాదకుడు దేవులపల్లి అమర్, మీడియా ప్రముఖులు హాజరుకానున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు : హరీశ్‌రావు

హైదరాబాద్ : నవంబర్ 16(ప్రజా వీక్షణం)

ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామంలోని వద్ద కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటివరకు కొన్నది కేవలం ఐదారు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు మాత్రమే అని తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని చెప్పి ఐదారు లక్షలకే పరిమితమైందని మండిపడ్డారు. కొన్న వాటికి కూడా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ధ్వజమెత్తారు. దాదాపు రూ. 1200 కోట్ల వరకు ఎంఎస్పీ పెండింగ్‌లో ఉంది. దాదాపు రూ. 200 కోట్ల బోనస్ పెండింగ్‌లో ఉంది. మాటల్లో 24 గంటల్లో బోనస్ ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పోయిన యాసంగి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే వడ్లను కొనుగోలు వేగవంతం చేయండి అని హరీశ్ రావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చలిలో రైతులు పడిగాపులు కాస్తున్నారు. కావున వీలైనంత త్వరగా కొనుగోలు చేయండి. దయచేసి మిల్లులు టై అప్ చేయండి. పోయిన యాసంగి, ఈ వానకాలం బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్న. మక్క రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ రాష్ట్రంలో మక్కలు పండించిన రైతులకు మక్క కొనుగోళ్లను ఆలస్యం చేసారు. ముఖ్యమంత్రి మక్కల కొనుగోలును నిర్లక్ష్యం చేస్తున్నారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎకరాల్లో మక్కలు పండించారు. వెంటనే మక్క రైతులకు డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పత్తి రైతుల పరిస్థితి కూడా ఆగం అయ్యింది అని హరీశ్‌రావు తెలిపారు. కేంద్ర బీజేపీ రైతులను అరిగోస పెడుతున్నది. ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటాం అంటే కొన్ని జిల్లాలో 11, 12 క్వింటాళ్ల పత్తి పండింది. వాళ్లు మిగిలిన పత్తిని ఏం చేయాలి. ఒకవైపు జిన్నింగ్ మిల్ వాళ్ళు,



మరోవైపు కేంద్ర ప్రభుత్వ సిసిఐ పత్తి కొనుగోలు సరిగ్గా చేయడం లేదు. పత్తి రైతులు అప్పులపాలు అయిపోయి రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి. పత్తి రైతులకు బీజేపీ ప్రభుత్వం, మక్క రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నది. రేవంత్ రెడ్డి రైతులను అన్ని రకాలుగా మోసం చేశాడు. రెండు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టిండు.. బోనస్ లేదు, పంటల బీమా లేదు.. సగం మందికే రుణమాఫీ చేశారు. పోయిన యాసంగిలో వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు, ఈ ఏడాది తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందలేదు. పంటల బీమా చేసి ఉంటే రైతులకు ఇబ్బంది లేకుండా డబ్బులు వచ్చేవి. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పార్టీ కోటాతోనే స్థానికం!

**ప్రభుత్వ పరంగా బీసీలకు 42% పక్కకే!**

**కాంగ్రెస్ అధిష్ఠానం ముందు రేవంత్ ప్రతిపాదన**

**రేపటి క్యాబినెట్‌లో చర్చించి పాత పద్ధతిపై నిర్ణయం**

**24న హైకోర్టుకు కోటాపై నివేదించనున్న ప్రభుత్వం**

**డిసెంబర్‌లో స్థానిక ఎన్నికల 'షెడ్యూల్' విడుదల**

**బీసీలను మళ్లీ మోసం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధం**

హైదరాబాద్, నవంబర్ 16(ప్రజా వీక్షణం)

ప్రభుత్వ పరంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లను పక్కనపెట్టి పార్టీ పరమైన రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. 50 శాతం మించి రిజర్వేషన్ల అమలుకు కోర్టు అంగీకరించకపోవటంతో పాత పద్ధతి ప్రకారమే ముందుకెళ్లాలని అనుకుంటున్నట్టు తెలిసింది. 57వసారి శనివారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ పరమైన రిజర్వేషన్ల ప్రతిపాదనను కాంగ్రెస్ అధిష్ఠానం ముందు పెట్టగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ఇందుకు అనుగుణంగా డిసెంబర్ తొలివారంలో స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7తో రెండేండ్లు పూర్తికానున్నాయి. ఈ రెండేండ్లలో తాము చేసిన పనులను ప్రజల ముందు పెట్టడానికి వేడుక నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. ఈలోపే స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైతే ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. కాబట్టి వేడుకలకు వీలుపడదని భావించి షెడ్యూల్ జారీని డిసెంబర్ రెండోవారానికి వాయిదా వేసినట్టు తెలిసింది. వేడుక పూర్తయిన రోజు, లేదా మరుసటి రోజు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయత్తం కావాలని ప్రభుత్వ పెద్దలు అధికారులకు సూచించినట్టు సమాచారం.

**వేడుకల కోసం షెడ్యూల్ వాయిదా?**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఈ నెల 24లోగా స్పష్టమైన నిర్ణయం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆలోపే ఎన్నికల షెడ్యూల్ జారీకి సిద్ధమైనట్టుగా కోర్టుకు చెప్పాలని రేవంత్ సర్కారు తొలుత భావించింది. ఆ మేరకు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై నోట్‌ఫైల్ తయారు చేయాలని ఇటీవల పంచాయతీ రాజ్‌శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎంత త్వరగా నిర్వహిస్తే అంత మంచిదని నోట్‌ఫైల్‌ను పీఆర్ఆర్డీ అధికారులు ప్రభుత్వానికి సమర్పించారు. ఈ నెల 17న జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికల నిర్వహణ అంశంపై చర్చించి, తాము ఎన్నికలు జరిపేందుకు సిద్ధమేనని హైకోర్టుకు తమ నిర్ణయాన్ని తెలపాలని ప్రభుత్వం భావించింది. ఒకానొక సందర్భంలో 24లోగా షెడ్యూల్ కూడా జారీ చేయాలని ప్రభుత్వ పెద్దలు భావించినట్టు సమాచారం. ఈ లోగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చాయి. రెండేండ్ల పాలన వేడుకలను జరుపాలకున్న తరుణంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తే కోడ్ కారణంగా వేడుకలకు వీలు ఉండదు కాబట్టి షెడ్యూల్‌ను వాయిదా వేయాలని ప్రభుత్వ పెద్దలు నిర్ణయించినట్టు తెలిసింది. కామారెడ్డి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం తూట్లు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం తెలిపినట్టు తెలిసింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి పంచాయతీ ఎన్నికల అంశాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లగా, ముందుకు వెళ్లండని చెప్పినట్టు సమాచారం. అయితే, తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ కూడా చేసింది. కానీ, ఇప్పుడు ప్రభుత్వ పరంగా కాకుండా పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నది. పాత పద్ధతిలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని భావిస్తున్నది. కాంగ్రెస్ నిర్ణయంపై బీసీ జేఏసీ భగ్గుమంటున్నది. రేపు క్యాబినెట్ భేటీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ కానున్నది. ఈ మేరకుక సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన ఎజెండాగా చర్చ జరగనున్నది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వంపై హైకోర్టు సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై ఈ భేటీలో చర్చించనున్నారు. ముఖ్యంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావడంతో తదుపరి ఏం చేయాలనే అంశంపై క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది.




# బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళ్తే.. రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుంది.. శ్రీనివాస్ గౌడ్ వార్నింగ్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ.. అక్కడ అభివృద్ధి లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకోమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళ్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీలు బీసీలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతిని కలవకుండా బీసీ బిల్లు ఎలా పాసవుతుందని ఆయన ప్రశ్నించారు. బీజేపీ నేతలకు దీనిపై బాధ్యత లేదా అని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లు పాస్ చేయించాలని సూచించారు. బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.




# కాంగ్రెస్ కండువా కప్పుకున్నం

### అభివృద్ధి కోసమే కలిశాం.. ఫిరాయింపు కిందికి రాదు

### క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఫిరాయింపు ఎమ్మెల్యేల వాదన

### 'స్పీకర్ ధిక్కరణ'పై రేపు సుప్రీంకోర్టులో విచారణ



హైదరాబాద్, నవంబర్ 16 (ప్రజా వీక్షణం):

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న మాట వాస్తవమే అని, అది పార్టీ ఫిరాయింపు కిందకు రాదని పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు వాదించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ముందు శనివారం ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ పక్షాన మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ రామచందరావు, సీనియర్ న్యాయవాది వెంకటేశ్వరరావు ఫిరాయింపు ఎమ్మెల్యేలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా తమ వద్ద ఉన్న సాక్ష్యాలను చూపించారు. అప్పుడు వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న విషయాన్ని అంగీకరించినట్లు తెలిసింది. సీఎంను కలిసినపుడు కప్పి ఉంటారని, కండువా కప్పుకున్నాం కానీ పార్టీ ఫిరాయించలేదని వారు వాదించినట్టు సమాచారం. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా తాము కేవలం అభివృద్ధి పనుల కోసమే సీఎంను, కాంగ్రెస్ పెద్దలను కలిశామంటూ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలో వారు చేరిన తేదీ, ఆ తర్వాత వారు చేసిన వ్యాఖ్యలు, బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు గైర్హాజరు కావడం వంటివాటన్నింటిపై న్యాయవాదులు ప్రశ్నించారు. అన్నీ ఒప్పుకొన్న ఎమ్మెల్యేలు చివరకు అది ఫిరాయింపు కిందకు రాదని సమాధానమిచ్చారు. క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఎమ్మెల్యేలు చెప్పిన విషయాలను స్పీకర్ వద్ద నమోదు చేయించారు. వచ్చే వారమే వాదనలు స్పీకర్ వద్ద ఇప్పటివరకు ఎనిమిది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ జరుగుతున్నది. ప్రస్తుతం వారి క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయ్యింది. ఇప్పుడు విచారణ ప్రక్రియ లోని చివరి ఘట్టం మొదలుకానుంది. వచ్చే వారం ఎనిమిది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సంబంధించిన వాదనల ప్రక్రియ మొదలు పెట్టనున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఒకట్రెండు రోజుల్లోనే స్పీకర్ ప్రకటించనున్నారు. మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో తాత్సారం చేస్తున్నారని, ఇది సుప్రీంకోర్టును ధిక్కరించడమేనని పేర్కొంటూ బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీంతోపాటు నిర్ణీత గడవులో స్పీకర్ నిర్ణయం తీసుకోనందున సుప్రీంకోర్టే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మరో పిటిషన్ కూడా సుప్రీంకోర్టులోనే దాఖలైంది. ఈ రెండు కేసులను సుప్రీంకోర్టు సోమవారం విచారణకు స్వీకరించనున్నది. ఆ ఇద్దరి సమాధానం కోసం ఇంకెన్నాళ్లు..? పార్టీ ఫిరాయించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేసు ముందుకు కదలడం లేదు. వీరిద్దరికి స్పీకర్ నోటీసు ఇచ్చినా.. వారి వద్ద నుంచి సమాధానాలు రాలేదని చెప్తున్నారు. వారి నుంచి సమాధానాలు వచ్చిన తర్వాత మాత్రమే తాము తదుపరి విచారణ చేపడ్తామని స్పీకర్ కార్యాలయ అధికారులు చెప్తున్నారు.

# హోమ్‌స్టే విధానంపై పర్యాటకశాఖ దృష్టి!

### దేశ, విదేశీ టూరిస్టులను ఆకర్షించేందుకు సన్నద్ధం

### గ్రామీణ ప్రజల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్

హైదరాబాద్,నవంబర్ 16(ప్రజా వీక్షణం):

రాష్ట్రంలో పర్యాటకరంగాన్ని విస్తృతపరచడంపై తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీజీటీడీసీ) దృష్టి సారించింది. పర్యాటక అభివృద్ధి కోసం 'హోమ్‌స్టే' విధానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఆ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. వాస్తవానికి కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పర్యాటక అభివృద్ధి కోసం 'హోమ్‌స్టే' విధానం మొదలైంది. కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. కానీ, 2020లో కరోనా మహమ్మారి విజృంభణతో బ్రేక్ పడింది.తాజాగా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు ఈ హోమ్‌స్టే విధానాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. ఇందులో సభ్యులుగా చేరేందుకు గ్రామీణ ప్రజలకు అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేశారు.ఆసక్తి గలవారు సమగ్ర వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందులో సిల్వర్ క్యాటగిరీ కోసం రూ.2,000, గోల్డ్ క్యాటగిరీ కోసం రూ.4,000 ఫీజుగా నిర్ణయించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వసతి సౌకర్యం కల్పించడంతోపాటు స్థానిక సంప్రదాయాలపై అనుభూతి కల్పించాల్సి ఉంటుంది. ముఖ్యంగా వారు తెలంగాణ వంటల రుచిని ఆస్వాదించేలా చేయడమే ప్రధాన ఉద్దేశమని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆ శాఖ అధికారులు సూచించారు.




# సిద్దిపేట విజన్ అంటే అదీ.. మదన్ మోహన్ విగ్రహావిష్కరణలో హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు

సిద్దిపేట పట్టణంలోని విక్టరీ చౌరస్తా వద్ద గల పార్క్ ప్రాంగణంలో సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే దివంగత ఆనంతుల మదన్ మోహన్ విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ మంజూరు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలకు మదన్ మోహన్ పేరు పెట్టేలా కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాల కంటే వ్యక్తులు చేసిన కృషి గొప్పది అని అన్నారు.తొలిదశ తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట ఎన్నికలో మదన్ మోహన్‌ను గెలిపించారని.. మలిదశ ఉద్యమం ఎన్నికల్లో కేసీఆర్‌ను గెలిపించారని హరీశ్ రావు అన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో తెలంగాణ ఉద్యమాన్ని ఆయన గొప్పగా నడిపారని కొనియాడారు. మదన్ మోహన్ గురించి నిన్న కేసీఆర్ నాతో గంట సేపు చర్చించారని అన్నారు. సిద్దిపేటకు కేసీఆర్‌కు, సిద్దిపేటకు మదన్ మోహన్ కు విడదీయరాని సంబంధం ఉందని వ్యాఖ్యానించారు.పార్టీలు, రాజకీయాలు శాశ్వతం కాదని.. వ్యక్తులు చేసిన సేవలే శాశ్వతం అని చాటి చెప్పడమే మన సిద్దిపేట విజన్ అని హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటకు సేవ చేసిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఒక రాజకీయ నేతగా కాకుండా ఒక వ్యక్తిగా మదన్ మోహన్ తనదైన శైలిలో సిద్దిపేటకు సేవ చేశారని చెప్పారు. అందుకే వారికి ఈ గౌరవం దక్కిందని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన గురువారెడ్డికి ఇక్కడే విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఇప్పుడు మదన్ మోహన్‌ను స్మరిస్తూ గౌరవంగా , ఘనంగా విగ్రహం ఏర్పాటు చేసుకున్నా మన్నారు. తెలంగాణ ఉద్యమంలో మదన్ మోహన్ అనాడు విశేషంగా కృషి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఆ స్ఫూర్తితో కేసీఆర్ ఉద్యమించి ఏకంగా తెలంగాణనే సాకారం చేశారని అన్నారు. స్వరాష్ట్రం సాకారమైనప్పుడు మదన్ మోహన్ ఉంటే ఎంతో సంతోషించేవారని అన్నారు. ఈనాడు సిద్దిపేట అభివృద్ధి గురించి దేశ, విదేశాల్లో ప్రశంసలు దక్కుతుంటే మదన్ మోహన్ గారి ఆత్మ సంతోషిస్తూ ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. అల్టిమేట్‌గా ఆయన కూడా సిద్దిపేట అభివృద్ధిని కాంక్షించారని.. ఆ తర్వాత కేసీఆర్, ఇప్పుడు నేను కూడా సిద్దిపేట ప్రజల కోసమే శక్తికి మించి పని చేశామని అన్నారు. కొంతమంది నన్ను అన్నారని.. ఆయన వేరే పార్టీలో పని చేశారని తెలిపారు. ఆయన మరణం తర్వాత వాళ్ల పార్టీ వాళ్లు కూడా ఆయన సేవలను గుర్తించలేదని.. మనం ఎలా విగ్రహం పెడతామని అన్నారని పేర్కొన్నారు. కానీ మదన్ మోహన్ సేవలను పార్టీలకు అతీతంగా గుర్తించాలని , ఆయన కృషి శాశ్వతంగా సిద్దిపేట చరిత్రలో నిలవాలని చెప్పి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.



పార్టీలకు అతీతంగా పని చేసి పెట్టడమే సిద్దిపేట నాయకుల విజన్‌గా ఉండాలనేది తన తపన అని హరీశ్‌రావు తెలిపారు. అందుకే నా దగ్గరకు వచ్చే వాళ్ళలో అన్ని పార్టీల వాళ్ళు ఉంటారని.. పనులు చేసుకెంళ్తారని అన్నారు. ఆ రోజుల్లో సిద్దిపేటలో 100 పడకల ఆసుపత్రిని తెచ్చిన గొప్ప నాయకుడు మదన్ మోహన్ అని.. సిద్దిపేట మెడికల్ కాలేజీకి మదన్ మోహన్ పేరు పెట్టేలా ముఖ్యమంత్రికి ఉత్తరం రాస్తానని చెప్పారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర, నవంబర్ 16 (ప్రజా వీక్షణం)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని ఆయా మండలాలలో ఆదివారం జరిగిన పలు వివాహ శుభకార్యాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలం మీన్గ వానిపల్లిలో వడ్డే భాస్కర్ కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో జరిగిన వివాహ శుభకార్యాలలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అనాధ యువతి వివాహానికి హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర, నవంబర్ 16 (ప్రజా వీక్షణం)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిట్యాల వద్ద చేయూత అనాధాశ్రమంలో కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన అనాధ యువతి మాధవి వివాహానికి ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజన పార్టీలు ఏకం కావాలి

### రాజ్యాధికారం వైపు అడుగులేయాలి

### డాక్టర్ యశ్వంత్ అంబేద్కర్ పిలుపు

### నవీన్ యాదవ్ 150 కోట్లతో గెలిచిండు

### ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ ఆరోపణ

ఖైరతాబాద్, నవంబర్ 16(ప్రజా వీక్షణం)

'దేశంలో భావసారూప్యం కలిగిన బహుజన పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాలి. రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేయాలి. 2028లో రాజ్యాధికారం దక్కించుకోవాలి' అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనమడు, ఆర్పీఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భీంరావు యశ్వంత్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం వాటా, 2028లో తెలంగాణ బహుజన రాజ్యాధికారాన్ని సాధించడం ఎలా' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈవీఎంల వల్ల ఎన్నికల్లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు పారదర్శకంగా జరుగుతాయని, అదే ప్రతి పార్టీ డిమాండ్ కావాలని సూచించారు. అగ్రవర్ణ ఆధిపత్యం ఉన్న పార్టీల వల్ల బహుజనులకు ఎలాంటి ప్రయో జనం ఉండదని చెప్పారు. ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహుజనులను మోసగిస్తున్నా యని విమర్శించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో



కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ రూ.150 కోట్లు ఖర్చుపెట్టి ఎమ్మెల్యేగా గెలిచాడని, ఈ విషయాన్ని ఆ పార్టీయే స్వయంగా చెప్పుకొంటున్నదని ఆరోపిం చారు. ఒక్కో ఓ టుకు రూ.3 వేలు, రూ.5వేలు, రూ.10 వేల చొప్పున ఖర్చు పెట్టాడని, ఇక బహుజనులకు ఏం న్యాయం చేస్తాడని, 42శాతం కోసం ఎలా పోరాడుతాడని ప్రశ్నించారు. ఆయన అగ్రవర్ణ ఆధిపత్య పార్టీలో పనిచేస్తూ ఏమి చేయలేదని చెప్పారు. రాష్ట్రంలో 72 శాతం కార్పొరేషన్ చైర్మన్ పదవులను సీఎం రేవంత్‌రెడ్డి తన సామాజికవర్గానికే కట్టబెట్టుకున్నాడని ధ్వజమెత్తారు. జనవరి 3న సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా సరూర్‌నగర్ స్టేడియంలో వేలాది మంది మహిళలతో భారీ బహిరంగసభ నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో తెలంగాణ బహుజన కూటమి అధ్యక్షుడు వీజీఆర్ నారగోని, గౌరవ అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాశ్, ఆర్పీఐ ఏపీ ఇన్‌చార్జి మేజర్ చంద్రకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల ప్రదీప్‌గౌడ్, తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ అధ్యక్షుడు కపిలవాయి దిలీప్‌కుమార్, ఈద శేషగిరిరావు, దండి వెంకట్, నూనె వెంకటస్వామి, పోతు అశోక్, లాలు నాయక్, కోట వెంకన్న పాల్గొన్నారు.

# తిరుపతిరావు కమిటీ రిపోర్టును బహిర్గత పర్చాలి: ఏఐఎస్ఎఫ్

హైదరాబాద్, నవంబర్ 16(ప్రజా వీక్షణం):


ఉస్మానియా యూనివర్సిటీలో గత వీసీ హయాంలో సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో జరిగిన అక్రమాలపై నియమించిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీని బహిర్గత పర్చాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

# జూబ్లీహిల్స్‌లో మళ్లీ గూండాగిరీ.. గెలిచి 24 గంటలు దాటకముందే కాంగ్రెస్ దౌర్జన్యం

## దారికాచి బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై అర్ధరాత్రి దాడి

హైదరాబాద్, నవంబర్ 16(ప్రజా వీక్షణం)

దారిన వెళ్తున్న బీఆర్ఎస్ కార్యకర్తను అడ్డగించి కాంగ్రెస్ నాయకులు దాడి చేశారు. దోపిడీకి సైతం పాల్పడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిచిన మరునాడే ఈ ఘటన జరగడంతో ముమ్ముందు కాంగ్రెస్ ఆగడాలను ఇంకెన్ని చూడాలోనని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రహమత్‌నగర్‌కు చెందిన ఎం రాకేశ్ క్రిస్టోఫర్ శనివారం రాత్రి తన ఇంటికి వెళ్తుండగా స్థానిక శాంతి స్కూల్ లైన్ వద్ద అతడిని కొందరు అడ్డుకున్నారు.వారిలో రాఖీ అనే కాంగ్రెస్ కార్యకర్త బెదిరింపులకు దిగాడు. 'ఏరా బీఆర్ఎస్ పార్టీలో తిరుగుతున్నవు కదరా.. ఇప్పుడు కొడితే నిన్నెవరు కాపాడుతార్రా.. నిన్ను చంపుతాం రా' అంటూ రాకేశ్‌పై పిడిగుద్దులు కురిపించాడు. రాకేశ్ వద్ద ఉన్న రూ.2,500ను బలవంతంగా లాక్కున్నారు. సెల్ ఫోన్‌ను కూడా గుంజుకోడానికి యత్నించారు. విషయం తెలిసి వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు మధురానగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి బాధితుడు రాకేశ్‌ను చికిత్స కోసం ఎస్ఆర్‌నగర్‌లోని ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# అధికార దుర్వినియోగంతోనే గెలుపు

## కాంగ్రెస్‌ది అహంకారపు ర్యాలీ

## రాజకీయాల్లో ఇది సరైంది కాదు

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫైర్

హైదరాబాద్, నవంబర్ 16(ప్రజా వీక్షణం)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల అనంతరం కాంగ్రెస్ నిర్వహించింది విజయోత్సవ ర్యాలీ కాదని, అహంకారంతో కూడిన ర్యాలీ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజమెత్తారు. రాజకీయాల్లో అహంకారాన్ని ప్రదర్శించడం సరైంది కాదని హితవు పలికారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని నిబంధనలన్నీ అతిక్రమించి ఎన్నికల్లో గెలిచారని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. సీఎం, మంత్రులు సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు అధికారాన్ని దుర్వినియోగం చేసి, ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఆడబిడ్డపై అన్ని పార్టీలు ఏకమై కోట్లాది రూపాయల ఖర్చు చేసిన గెలుపు గెలుపే కాదని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు కుమ్మక్కై ఓట్లను కాంగ్రెస్‌కు మళ్లించాయని ఆరోపించారు.



# స్పెషల్ లోక్ అదాలత్‌లతో 42 వేల కేసులు పరిష్కారం

హైదరాబాద్, నవంబర్ 16(ప్రజా వీక్షణం)

రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లతో 42,063 కేసులు పరిషారమయ్యాయి. జరిమానా విధించదగ్గ క్రిమినల్ కేసులు 37 వేలకుపైగా, చెల్లని చెకుల కేసులు 3217, ఇతర కేసులు 1889 చొప్పున పరిష్కారమయ్యాయి. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్ సూచనలతో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పీ శ్యాంకోశీ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక లోక్‌అదాలత్ నిర్వహించినట్టు న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ సీహెచ్ పంచాక్షరీ వెల్లడించారు. 25 కేసులు.. రూ.87 లక్షల పరిహారం హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కే లక్ష్మణ్ సూచనలతో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో హైకోర్టులో 25 కేసులు పరిసారమైనట్టు కార్యదర్శి ఎం శాంతివర్ధని తెలిపారు. మోటార్ వాహనాల చట్టం కింద 17, కార్మిక పరిహారం కేసులు 2, సర్వీసు వివాదాలకు చెందిన 6 పిటిషన్లు పరిషారమయ్యాయి. రూ.88.58 లక్షల పరిహారం లబ్ధిదారులకు అందింది. 60 మంది లబ్ధి పొందారు. ప్రత్యేక లోక్‌అదాలత్ బెంచ్‌లో జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావు పిటిషన్లను విచారించి పరిషరించారు.



# కాంగ్రెస్ బరితెగిస్తే చూస్తూ ఊరుకోం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌కు పరామర్శ

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఇంటికెళ్లి ధైర్యం చెప్పిన కేటీఆర్

బంజారాహిల్స్/ వెంగళరావునగర్, నవంబర్ 16(ప్రజా వీక్షణం):

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వచ్చి 24 గంటలు కూడా గడవకముందే కాంగ్రెస్ పార్టీ గూండాయిజానికి పాల్పడటం సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాకేశ్ క్రిస్టఫర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసి కేటీఆర్ శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచిన తర్వాత తన ఇంటి సమీపంలోకి ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి అకారణంగా గొడవకు దిగడంతో పాటు దాడి చేశారని రాకేశ్ క్రిస్టోఫర్ వివరించారు. కాంగ్రెస్ దాడులకు భయపడాల్సిన అవసరం లేదని రాకేశ్‌కు, ఆయన కుటుంబసభ్యులకు కేటీఆర్ ధైర్యం చెప్పారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎన్నో ఎన్నికల్లో విజయం సాధించినా ఏనాడూ కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు దిగలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచిన తర్వాత బీఆర్ఎస్ చిహ్నమైన కారును క్రేన్ ద్వారా తీసుకెళ్లి ధ్వంసం చేయడం కాంగ్రెస్ నేతల నైజాన్ని బయటపెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై జరిగిన దాడికి కాంగ్రెస్ పార్టీయే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఇలాంటి దాడులకు భయపడేవారు కాదని, వారికి నిరంతరం తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దొంగ ఓట్లు, విపరీతమైన డబ్బుల పంపిణీ, అధికార దుర్వినియోగం చేసి గెలిచిన కాంగ్రెస్ తీరును ప్రజలంతా గమనించారని దుయ్యబట్టారు. తాను అహంకారం తగ్గించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్ ఎవరిది అహంకారమో ప్రజలు గమనిస్తున్నారని, ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత గర్వంతో మిడిసిపడుతున్నారని, కాంగ్రెస్ గూండాయిజానికి ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అరగంటలో ఉంటామని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ధైర్యాన్నిచ్చారు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు చెక్కుచెదరలే అధికార దుర్వినియోగం, అనేక అరాచకాలతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిచినా బీఆర్ఎస్‌కు ఉన్న ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదని కేటీఆర్ చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి పాలైన మాగంటి సునీతా గోపీనాథ్‌ను, ఆమె కుటుంబసభ్యులను శనివారం మాదాపూర్‌లోని వారి నివాసంలో కేటీఆర్ కలిశారు. ఓటమితో కుంగిపోవాల్సిన అవసరం లేదని ధైర్యాన్నిచ్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రెండుమూడురోజుల్లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఉప ఎన్నికలో ఓటమిపై సమీక్ష నిర్వహించుకొని భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసుకుందామని చెప్పారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు మాదవరం కృష్ణారావు, పాడి కౌశిక్‌రెడ్డి, కార్పొరేటర్లు దేదీప్యరావు, రాజ్‌కుమార్ పటేల్, మాజీ ఎమ్మెల్యే విష్ణు తదితరులున్నారు.



# అడ్డదారిలో గెలిచి అహంకారమా?

## రేవంత్.. జూబ్లీహిల్స్ గెలుపుతో విర్రవీగకు

## గతంలో డిపాజిట్ల గల్లంతు మరిచిపోకు

## అహంతోనే కేటీఆర్, హరీశ్‌పై మాటలు

## ప్రగల్భాలు పక్కనబెట్టి పాలనపై దృష్టిపెట్టు

## ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ ధ్వజం

హైదరాబాద్, నవంబర్ 16 (ప్రజా వీక్షణం):

'సీఎం రేవంత్‌రెడ్డీ.. జూబ్లీహిల్స్ గెలిచానని విర్రవీగకు.. గతంలో జీహెచ్ఎంసీ సహా అనేక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ డిపాజిట్లు కోల్పోయిన విషయం మరిచిపోకు' అంటూ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని, వ్యవస్థలను దుర్వినియోగం చేసి, అడ్డదారిలో విజయం సాధించి అహంకారంతో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై అడ్డగోలుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 'గతంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్యను నువ్వు అవమానించలేదా? నీ సొంత సోషల్ మీడియా ద్వారా వారిని తిట్టించలేదా? అంటూ నిలదీశారు. నాడు అహంకారంతో వ్యవహరించిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు సుద్దులు చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును చూసి ఓటేయలేదనే విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు.ఒక్క ఎన్నికలో గెలువగానే ప్రజలు ఆరు గ్యారెంటీలు మరచిపోయారని, లగచర్లలో గిరిజన బిడ్డలపై అరాచకాలను విస్మరించారని, హైడ్రాను సమర్థించారని, స్కీముల పేరిట స్కాములు చేసినా ఓటేశారని, తన బావమరిది, బీజేపీ ఎంపీకి కాంట్రాక్టులు కట్టబెట్టినా మద్దతిచ్చారని అనుకొంటే పొరపాటేనని స్పష్టం చేశారు. ఎంఐఎం, బీజేపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఏకమై బీఆర్ఎస్‌ను నిలువరించాయని అన్ని పార్టీలు జట్టుకట్టి ఒక ఆడబిడ్డపై దాష్టీకానికి దిగాయని శ్రవణ్ కుమార్ ఆరోపించారు. జూబ్లీహిల్స్ విజయంలో రేవంత్‌రెడ్డి గొప్పతనమేమీలేదని దెప్పిపొడిచారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో గెలుస్తామనుకోవడం భ్రమేనని ఎద్దేవా చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవారెడ్డి, పార్టీ నేత కురువ విజయ్‌కుమార్, గౌతంప్రసాద్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉప ఎన్నికలో అధికార పార్టీ గెలువడం సర్వసాధారణమని, కానీ ముఖ్యమంత్రి మాత్రం ప్రజల ఆమోదం లభించిందని నిస్సిగ్గుగా చెప్పుకొంటున్నారని విమర్శించారు. బలముంటే అజార్‌కు టికెట్ ఎందుకివ్వలేదు? జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు అధికార యంత్రాంగం మద్దతు తప్ప ప్రజాబలం లేదని దాసోజు విమర్శించారు. నిజంగా బలముంటే గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీచేసినా అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకు ఇవ్వలేదు? ఎమ్మెల్యే అభ్యర్థిగా అర్హత లేని వ్యక్తికి మంత్రి పదవి ఎందుకు ఇచ్చారు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. జూబ్లీహిల్స్ ఎన్నిక రేవంత్‌రెడ్డికి జీవన్మరణ సమస్యగా మారడం.. తన పదవికి ఎసరొస్తుందనే భయంతోనే ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. ఆయనతో పాటు 15మంది మంత్రులు, 60మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను మోహరించి, డీజీపీ నుంచి మొదలు ఆర్వోల వరకు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి అడ్డదారిలో గెలిచారని ఆరోపించారు. ఒక్క ఎన్నిక కోసం రూ.200 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. ఇక్కడ ఓటు చోరీపై రాహుల్ సమాధానం చెప్పాలి బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని గగ్గోలు పెడుతూ దేశమంతా తిరుగుతున్న రాహుల్‌గాంధీ జూబ్లీహిల్స్‌లో జరిగిన ఓట్లచోరీపై సమాధానం చెప్పాలని శ్రవణ్ డిమాండ్ చేశారు. లేదంటే ఆయన పోరాటంపై ప్రజల్లో అనుమానాలు వస్తాయనే విషయాన్ని విస్మరించవద్దని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌తో ఎంఐఎం అంటకాగుతున్న విషయం ఆయనకు తెలియదా? అని నిలదీశారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో ఎంఐఎంతో దోస్తీపై స్పందించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ గెలుపుతో ఉప్పొంగిపోతే రేవంత్‌రెడ్డికి ఒనగూరేదేమీ ఉండదని, ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టి హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. తాను విఫలమైతే సీఎం కుర్చీ కోసం మంత్రి పొంగులేటి, రాజగోపాల్‌రెడ్డి, భట్టి విక్రమార్క కాచుకు కూర్చున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. 'బండి'తో కుమ్మక్కు.. బీజేపీ ఓట్ల మళ్లింపు కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కుమ్మక్కయిన రేవంత్‌రెడ్డి బీజేపీ ఓట్లను కాంగ్రెస్‌కు మళ్లించారని శ్రవణ్ ఆరోపించారు. అందుకే పోలింగ్ ముందు విద్వేషాలు రెచ్చగొట్టేలా సంజయ్‌తో మాట్లాడించారని మండిపడ్డారు. నమ్మిన వారిని నట్టేట ముంచడం, అవమానించడం రేవంత్‌రెడ్డికి మొదటినుంచీ అలవాటేనని దెప్పిపొడిచారు. కంటోన్మెంట్‌లో గద్దర్ బిడ్డ వెన్నెలకు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిన ఆయన.. జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం నేతకు టికెట్ ఇప్పించి పార్టీకి చెందిన ఓ సెలబ్రిటీకి అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. బీహార్‌లో కాంగ్రెస్ ఓటమికి కారణమైన ఎంఐఎంను ఇక్కడ చేరదీయడం రేవంత్‌రెడ్డి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని నిప్పులుచెరిగారు.



# ఓటరు జాబితా ఎస్ఐఆర్‌పై ఈసీ నజర్

## మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి

## ఎన్నికలకు జాబితా అత్యంత కీలకం

## జిల్లాల అధికారులతో సీఈవో సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 16(ప్రజా వీక్షణం):

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశలోనూ కచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై శనివారం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో), అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్వో)లతోవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, పెండింగ్‌లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ జాబితా ఆధునీకరణ, ఫిర్యాదులు, అభ్యంతరాలు, పరిషారాలు, ఫీల్డ్ ధ్రువీకరణ, డాటా ఎంట్రీ కచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈవోకు నివేదికలు సమర్పించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సీఈవో అధికారులను ఆదేశించారు. తప్పులకు తావు లేకుండా సమగ్రంగా ఓటర్ జాబితా రూపొందించాలని సూచించారు. సమీక్షలో డిప్యూటీ సీఈవో హరిసింగ్, సీఈవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

17 సోమవారం, నవంబర్ 2025

www.prajaveekshanam.in

# తొలి టెస్టులో ఘోర పరాజయం... డబ్ల్యూటీసీ పట్టికలో టీమిండియా డౌన్



ఈడెన్ గార్డెన్స్ టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘనవిజయం30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సఫారీల టెస్టు గెలుపుడబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానానికి ఎగబాకిన దక్షిణాఫ్రికా నాలుగో స్థానానికి పడిపోయిన భారత్‌కెప్టెన్ బవుమా, స్పిన్నర్ హార్మర్ సఫారీ విజయంలో కీలకంప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్‌పై 30 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించిన సఫారీ జట్టు, పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా ఖాతాలో 24 పాయింట్లు చేరగా, వారి పర్సంటేజ్ ఆఫ్ పాయింట్స్ 66.67కి పెరిగింది. మరోవైపు ఈ ఓటమితో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత పీసీటీ 54.17గా ఉంది. ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, శ్రీలంక మూడో స్థానానికి పరిమితమైంది.స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై జరిగిన ఈ ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన చేసింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అంతేకాకుండా, భారత గడ్డపై 2010 తర్వాత సఫారీలకు ఇదే తొలి టెస్టు విజయం కావడం గమనార్హం.124 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్, సఫారీ స్పిన్నర్ల ధాటికి 93 పరుగులకే కుప్పకూలింది. స్పిన్నర్ సైమన్ హార్మర్ (4/21) మరోసారి తన మాయాజాలంతో భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగా, కేశవ్ మహారాజ్ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టాడు. లెఫ్టార్మ్ సీమర్ మార్కో యన్సెన్ ఓపెనర్లను పెవిలియన్ చేర్చడంతో భారత్ ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. మెడ గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌కు దూరమవడం కూడా జట్టుపై ప్రభావం చూపింది.వాషింగ్టన్ సుందర్ (31), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినప్పటికీ, కీలక సమయంలో సుందర్‌ను మార్క్రమ్, అక్షర్‌ను కేశవ్ మహారాజ్ ఔట్ చేయడంతో భారత ఓటమి ఖాయమైంది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా క్యాంప్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.అంతకుముందు, రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా అద్భుత పోరాట పటిమ కనబరిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరో ఎండ్‌లో క్రీజులో పాతుకుపోయి అజేయంగా 55 పరుగులు చేశాడు. 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఆదుకున్నాడు. కార్బిన్ బాష్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు కీలకమైన 44 పరుగులు జోడించి, జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఈ భాగస్వామ్యమే మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనూ 4 వికెట్లు తీసిన సైమన్ హార్మర్, మొత్తంగా 8 వికెట్లతో దక్షిణాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఈ ఏడాది ఆరంభంలో లార్డ్స్‌లో ఆస్ట్రేలియాను ఓడించి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచిన దక్షిణాఫ్రికా, ఇప్పుడు భారత గడ్డపై అవే ఫామ్‌ను కొనసాగించడం వారి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు శనివారం నుంచి గువహటిలోని ఏసీఏ స్టేడియంలో ప్రారంభం కానుంది.

# బుమ్రా, బవుమా వివాదం ముగిసినట్టేనా...!



కోల్‌కతా టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం‘బౌనా’ అంటూ బుమ్రా చేసిన వ్యాఖ్యలపై రేగిన దుమారంమ్యాచ్ అనంతరం బవుమాతో మాట్లాడిన జస్‌ప్రీత్ బుమ్రాఇద్దరి మధ్య సంభాషణకు సంబంధించిన ఫోటో వైరల్‌భారత్‌తో జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ఫలితం కంటే, మైదానంలో చోటుచేసుకున్న ఓ వివాదం, ఆ తర్వాత క్రీడాస్ఫూర్తిని చాటిన ఓ సంఘటన ఎక్కువగా చర్చ నీయా ంశమైంది. మ్యాచ్ తొలి రోజున భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, సఫారీ కెప్టెన్ టెంబా బవుమాను ఉద్దేశించి ‘బౌనా’ (పొట్టివాడు) అనడం వివాదాస్పదం కాగా, మ్యాచ్ ముగిసిన వెంటనే ఇద్దరూ మాట్లాడుకుంటున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా నిర్దేశించిన 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో భారత జట్టు విఫలమైంది. కేవలం 93 పరుగులకే ఆలౌట్ అయి ఓటమిని చవిచూసింది. దీంతో 15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికా టెస్టు విజయాన్ని నమోదు చేసింది.అసలేం జరిగిందంటే?దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్‌లో బవుమాపై ఎల్బీడబ్ల్యూ అప్పీల్ వచ్చింది. డీఆర్ఎస్ తీసుకోవడంపై వికెట్ కీపర్ రిషభ్ పంత్‌తో చర్చిస్తూ బుమ్రా.. “బౌనా భీ హై” (అతను పొట్టిగా కూడా ఉన్నాడు) అని అన్న మాటలు స్టంప్ మైక్‌లో రికార్డయ్యాయి. హిందీలో ‘బౌనా’ అనే పదాన్ని మరుగుజ్జు లేదా పొట్టివారిని అవమానకరంగా పిలవడానికి వాడతారు. ఇది కాస్తా వివాదానికి దారితీసింది.అయితే, మ్యాచ్ ముగిసిన వెంటనే బుమ్రా నేరుగా బవుమా వద్దకు వెళ్లి మాట్లాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరూ నవ్వుతూ మాట్లాడుకోవడం, వారి మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేసింది. ఈ ఘటనతో వివాదానికి తెరపడినట్లయింది. ఈ ఓటమితో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 0-1తో వెనుకబడింది. సిరీస్‌ను సమం చేయాలంటే గువాహటిలో జరిగే రెండో టెస్టులో తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.




# టీమిండియా దారుణ ఓటమిపై సోషల్ మీడియాలో భగ్గుమన్న అభిమానులు

ఈడెన్ టెస్టులో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఘోర పరాజయంస్వల్ప లక్ష్య ఛేదనలో 93 పరుగులకే కుప్పకూలిన టీమిండియాస్పిన్‌ను ఎదుర్కోవడంలో జట్టు వైఫల్యంపై ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికాకు టెస్టు విజయంకెప్టెన్ బవుమా పోరాట పటిమను కొనియాడుతున్న అభిమానులుసిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచిన దక్షిణాఫ్రికాకోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్.. స్వదేశంలో టీమిండియాకు కంచుకోట లాంటిది. కానీ, ఇక్కడే భారత్ ఊహించని, ఘోర పరాజయాన్ని చవిచూసింది. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో 30 పరుగుల తేడాతో ఓటమి పాలవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. జట్టు ప్రదర్శన, ఎంపిక, వ్యూహాలపై సోషల్ మీడియా వేదికగా విమర్శల వర్షం కురుస్తోంది. స్వదేశంలో, అదీ స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై భారత బ్యాటర్లు ఇలా చేతులెత్తేయడంపై ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జట్టు సన్నద్ధత, వ్యూహాలు, స్పిన్‌ను ఎదుర్కొనే సామర్థ్యంపై అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. జట్టులో లోపాలు మరోసారి బట్టబయలయ్యాయని, ఈ పరాజయం కచ్చితంగా జట్టుకు ఓ హెచ్చరిక లాంటిదని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ మ్యాచ్‌లో కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో భారత బ్యాటింగ్ ఆర్డర్‌పేకమేడలా కూలిపోయింది. మూడో రోజైన ఆదివారం, 35 ఓవర్లలో కేవలం 93 పరుగులకే ఆలౌటైంది. దీంతో దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో 15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికా టెస్టు మ్యాచ్ గెలిచినట్లయింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

# ఈడెన్ గార్డెన్స్ లో దక్షిణాఫ్రికా సంచలనం... తొలి టెస్టులో టీమిండియా ఓటమి

కోల్‌కతా టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి124 పరుగుల లక్ష్య ఛేదనలో 93 పరుగులకే ఆలౌట్‌నాలుగు వికెట్లతో భారత్‌ను దెబ్బతీసిన సైమన్ హార్మర్15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సఫారీల టెస్టు గెలుపురెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచిన దక్షిణాఫ్రికాఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా జట్టు సంచలనం సృష్టించింది. 124 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో భారత బ్యాటింగ్ లైనప్‌ను 93 పరుగులకే కుప్పకూల్చి 30 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని అందుకుంది. ఆఫ్ స్పిన్నర్ సైమన్ హార్మర్ (4/21) తన స్పిన్ మాయాజాలంతో టీమిండియా పతనాన్ని శాసించాడు. ఈ విజయంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యంలో నిలిచింది. సరిగ్గా 15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికాకు ఇదే తొలి టెస్టు విజయం కావడం విశేషం.మూడో రోజు ఆటలో 124 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభం నుంచే కష్టాలు తప్పలేదు. పిచ్ బౌలర్లకు సహకరిస్తున్న పరిస్థితుల్లో 100కు పైగా లక్ష్యం ఎప్పుడూ కఠినమేనని రుజువైంది. మెడ సర్జరీ కారణంగా ఆసుపత్రిలో చేరిన శుభ్‌మన్ గిల్ సేవలను టీమిండియా కోల్పోయింది. దక్షిణాఫ్రికా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో భారత బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. ముఖ్యంగా సైమన్ హార్మర్ తన అద్భుతమైన బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ ఆర్డర్‌ను ముక్కలు చేశాడు. అతనికి మార్కో జాన్సెన్ (2/15), కేశవ్ మహరాజ్, ఐడెన్ మార్క్రమ్ తలో వికెట్ తీసి చక్కటి సహకారం అందించారు.అంతకుముందు, రెండో ఇన్నింగ్స్‌లో కెప్టెన్ టెంబా బవుమా (55 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో దక్షిణాఫ్రికాను ఆదుకున్నాడు. కార్బిన్ బాష్‌తో కలిసి అతను నెలకొల్పిన 44 పరుగుల భాగస్వామ్యం జట్టుకు 123 పరుగుల ఆధిక్యాన్ని అందించడంలో కీలకపాత్ర పోషించింది.

# వాళ్లిద్దరి భాగస్వామ్యమే కొంపముంచింది: టీమిండియా ఓటమిపై పంత్



ఈడెన్ గార్డెన్స్ టెస్టులో టీమిండియాపై దక్షిణాఫ్రికా ఘన విజయం124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైన భారత్30 పరుగుల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించిన సఫారీ జట్టుబవుమా-బోష్ భాగస్వామ్యమే మ్యాచ్‌ను మలుపు తిప్పిందన్న పంత్15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై దక్షిణాఫ్రికాకు టెస్టు గెలుపురెండు మ్యాచ్‌ల 1-0 ఆధిక్యంలో నిలిచిన దక్షిణాఫ్రికాకోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో టీమిండియా అనూహ్య ఓటమిని చవిచూసింది. 124 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు చేతులెత్తేయడంతో 93 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని అందుకుంది. సుమారు 15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్టు మ్యాచ్ గెలిచి సఫారీ జట్టు సంబరాల్లో మునిగిపోయింది. ఈ విజయంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.మ్యాచ్ అనంతరం టీమిండియా తాత్కాలిక కెప్టెన్ రిషబ్ పంత్ ఓటమికి గల కారణాలను విశ్లేషించాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా, కార్బిన్ బోష్ మధ్య నెలకొన్న 44 పరుగుల భాగస్వామ్యమే తమ ఓటమికి దారితీసిందని అంగీకరించాడు.



సినిమా
ప్రజావీక్షణం
దినపత్రిక



# నా పేరుతో వాట్సాప్‌లో మోసాలు.. జాగ్రత్తగా ఉండండి: అదితి రావు హైదరీ

ఫొటోషూట్‌ల కోసం ఫొటోగ్రాఫర్లకు మెసేజ్‌లు చేస్తున్న గుర్తుతెలియని వ్యక్తితాను వ్యక్తిగత నంబర్ నుంచి ఎవరినీ సంప్రదించనని అదితి స్పష్టంపనులన్నీ తన టీమ్ ద్వారానే జరుగుతాయని వెల్లడిఆ నంబర్‌తో ఎవరూ మాట్లాడవద్దని, అనుమానం వస్తే తన టీమ్‌కు చెప్పాలని సూచనప్రముఖ నటి అదితి రావు హైదరి తన పేరుతో వాట్సాప్‌లో కొందరు మోసాలకు పాల్పడుతున్నారని అభిమానులను, ఇండస్ట్రీ వర్గాలను హెచ్చరించారు. తన ఫొటోను ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టుకుని, ఓ గుర్తుతెలియని వ్యక్తి ఫొటోగ్రాఫర్లను సంప్రదిస్తూ ఫొటోషూట్‌ల గురించి మాట్లాడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు.ఈ విషయంపై తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. "కొంతమంది నా దృష్టికి తెచ్చిన ఓ విషయాన్ని మీతో పంచుకోవాలనుకుంటున్నాను. వాట్సాప్‌లో ఎవరో నా ఫొటో పెట్టుకుని, నేనే అన్నట్లుగా ఫొటోగ్రాఫర్లకు మెసేజ్‌లు చేస్తున్నారు. అది నేను కాదు. నేను వ్యక్తిగతంగా ఎవరినీ ఇలా సంప్రదించను. నా పనులన్నీ నా టీమ్ చూసుకుంటుంది" అని ఆమె స్పష్టం చేశారు.అలాగే, "దయచేసి ఆ నంబర్‌తో ఎవరూ మాట్లాడొద్దు. అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే నా టీమ్‌కు తెలియజేయండి. నాకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని అదితి తన పోస్టులో పేర్కొన్నారు. అభిమానులు, సహచరులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.ఇటీవల నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చిన 'హీరామండి: ది డైమండ్ బజార్' వెబ్ సిరీస్‌లో అదితి రావు హైదరి నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. తెలంగాణలోని వనపర్తి రాజవంశానికి చెందిన అదితి, ఇటీవల వనపర్తి చీరల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కూడా తెలిసిందే.




# హీరోల్లా మేమెందుకు చేయకూడదు : నటి కామాక్షి

అల్లరి నరేశ్‌తో కలిసి '12ఎ రైల్వే కాలనీ'లో నటించిన కామాక్షిఇదొక ప్రేమకథతో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ అని వెల్లడిఈ చిత్రంలో నా పాత్ర చాలా కీలకమైనది అంటున్న నటిఅల్లరి నరేశ్, కామాక్షి భాస్కర్ల జంటగా నటించిన చిత్రం '12ఎ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కామాక్షి భాస్కర్ల సినిమా విశేషాలను పంచుకున్నారు. ఈ చిత్రం మంచి ప్రేమకథతో కూడిన ఒక బిగువైన కథనంతో సాగే సస్పెన్స్ థ్రిల్లర్ అని ఆమె తెలిపారు. "తర్వాత ఏం జరుగుతుందోనన్న ఆసక్తిని రేకెత్తిస్తూ సినిమా సాగుతుంది. ఇందులో నేను ఆరాధన అనే పాత్రలో కనిపిస్తాను. ఈ పాత్ర లేకపోతే ఈ కథే లేదు. సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరికీ నా పాత్ర గుర్తుండిపోతుంది" అని కామాక్షి ధీమా వ్యక్తం చేశారు. తన సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ .. విజయ్ సేతుపతి, శ్రీవిష్ణు, సుహాస్ వంటి హీరోలు అన్ని రకాల పాత్రలు చేస్తున్నారని, హీరోయిన్లు కూడా అలా ఎందుకు చేయకూడదని తాను సవాల్‌గా తీసుకుని విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటున్నానని తెలిపింది. గత ఐదేళ్లలో 'విరూపాక్ష', 'పొలిమేర' వంటి చిత్రాలు తనకు మంచి పేరు తెచ్చిపెట్టాయని పేర్కొంది.



# అదొక చేదు అనుభవం: మంచు లక్ష్మి

15 ఏళ్ల వయసులో లైంగిక వేధింపులు ఎదుర్కొన్నానన్న మంచు లక్ష్మి పబ్లిక్ బస్సులో తొలి ప్రయాణంలోనే దారుణ ఘటనసెలబ్రిటీ కుటుంబం నుంచి వచ్చినా తప్పలేదని ఆవేదనసామాన్య మహిళల కష్టాలు తలచుకుంటే భయమేస్తోందని వ్యాఖ్యమహిళల భద్రతపై సమాజం దృష్టి పెట్టాలని పిలుపునటి, నిర్మాత మంచు లక్ష్మి తన జీవితంలో జరిగిన ఓ చేదు అనుభవాన్ని పంచుకున్నారు. 15 ఏళ్ల వయసులో పబ్లిక్ బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు తనకు లైంగిక వేధింపులు ఎదురయ్యాయని, ఆ భయంకర ఘటన తనను ఇప్పటికీ వెంటాడుతోందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. సెలబ్రిటీ కుటుంబం నుంచి వచ్చిన తనకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, సామాన్య మహిళల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నప్పుడు తాను ఎప్పుడూ సొంత వాహనంలోనే ప్రయాణించేదాన్నని, బాడీగార్డులు ఉండేవారని లక్ష్మి గుర్తుచేసుకున్నారు. అయితే, పరీక్షల హాల్ టికెట్ల కోసం స్కూల్ యాజమాన్యం విద్యార్థులను పబ్లిక్ బస్సులో తీసుకెళ్లిందని వెల్లడించారు.అదే తన మొదటి బస్సు ప్రయాణమని, ఎంతో ఉత్సాహంగా ఉన్న సమయంలో ఓ వ్యక్తి తనను అసభ్యంగా తాకడంతో షాక్‌కు గురయ్యానని ఆమె తెలిపారు.ఆ క్షణంలో ఏం జరిగిందో కూడా తనకు అర్థం కాలేదని, భయంతో వణికిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# మీరు కూడా మీ హీరోలాగే క్రమశిక్షణ కలిగినవాళ్లు: రాజమౌళి

వారణాసి ఈవెంట్ విజయవంతంపై రాజమౌళి, మహేశ్ బాబు హర్షంఈవెంట్‌లో కొన్ని సమస్యలు తలెత్తినా ఫ్యాన్స్ ఓపికగా ఉన్నారన్న రాజమౌళిమహేశ్ అభిమానులు తమ హీరోలాగే క్రమశిక్షణతో ఉన్నారని ప్రశంససుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులకు, మీడియాకు జక్కన్న ధన్యవాదాలుఅభిమానులు చూపిన ప్రేమకు, ఆప్యాయతకు మహేశ్ బాబు కృతజ్ఞతలుత్వరలోనే మళ్లీ కలుస్తానని అభిమానులకు మాటిచ్చిన మహేశ్దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'వారణాసి' కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి నిన్న హైదరాబాదులో జరిగిన 'గ్లోబ్‌ట్రాటర్' ఈవెంట్‌కు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం రాజమౌళి, మహేశ్ బాబు సోషల్ మీడియా వేదికగా అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈవెంట్ గురించి రాజమౌళి స్పందిస్తూ మహేశ్ బాబు అభిమానులపై ప్రశంసల వర్షం కురిపించారు. "వారణాసి ఈవెంట్ కోసం సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణించి వచ్చిన మహేశ్ అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. దాదాపు 3 కిలోమీటర్లు చలిలో నడిచి వచ్చారు. మా వైపు నుంచి కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినా, మీ సహనం ఎక్కడా తగ్గలేదు. ఒక్క విషయం చెప్పాలి... మీరు కూడా మీ అభిమాన హీరోలాగే ఎంతో క్రమశిక్షణతో ఉన్నారు. మద్దతుగా నిలిచిన ప్రతి తెలుగు సినిమా ప్రేక్షకుడికి నా కృతజ్ఞతలు" అని రాజమౌళి తన పోస్టులో పేర్కొన్నారు.అనంతరం మహేశ్ బాబు కూడా ఈవెంట్‌పై స్పందించారు. "అభిమానులు చూపించిన ప్రేమ, ఎనర్జీని స్వీకరిస్తున్నాను.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com